



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com


పండుగ సంధర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపు ( బుధవారం ) పత్రిక వేలువడదు.

తిరిగి పునర్ధర్శనం గురువారం




పడకంటి వెంకటేశ్వర్లు
చీఫ్ ఎడిటర్



సంపుటి : 19 | సంచిక : 32 | వెల : 4 | మంగళవారం 14 జనవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# తెలుగు రాష్ట్రాల్లో భోగి వేడుకలు

## భోగిమంటలు వేసిన మంత్రులు

**హైదరాబాద్/విజయవాడ,జనవరి13:** తెలుగు రాష్ట్రాల్లో భోగి వేడుకలు సంబరంగా సాగాయి. వేకువ జామున్నే భోగిమంటలు వేశారు. ముందర భోగి మంటలు మండుతున్నాయి. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఆ వీధిలోని వారందరూ తమతమ ఇళ్ళ ముందర భోగి మంటలు వేసి, వాటి చుట్టూ కూర్చుని సంతోషంగా కబుర్లు చెప్పుకుంటూ చలి కాచుకున్నారు. బంధాలను చిక్కపరుస్తాయి. జ్ఞాపకాలను పదిలపరుస్తాయి. భోగము అంటే ఆనందం. భోగము అంటే సంతోషం. బాధలకు స్వస్తి పలికి, ఆనందాలను ఆహ్వానించడమే భోగి పండగ పరమార్థం. అందుకే మనకు భారంగా ఉండే అవసరం లేని, ఉపయోగం లేని వస్తువులను భోగి మంటల్లో పడేస్తాం. ప్రకాశం జిల్లా టంగుటూరు తూర్పునాయుడుపాలెంలోని తన నివాసంలో భోగి వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ



భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను కుటుంబ సభ్యులతో ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలి. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం పాటు పడుతోందన్నారు. సంక్రాంతి కానుకగా ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులకు, కాంట్రాక్టర్లు, పోలీసు సిబ్బందికి బకాయిలు రూ.6,700 కోట్లు విడుదల చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యాలయంలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన నాదెండ్ల మనోహర్ కు జనసేన వీరనారి మణులు స్వాగతం పలికారు. స్థానిక జనసేన తెనాలి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి ఉత్సవాల్లో చిన్నారులతో కలసి సోమవారం భోగిమంటలు వెలిగించారు.సంక్రాంతి భోగి పండుగ పురస్కరించుకొని సోమవారం కదిరి పట్టణం హిందూపూర్ రోడ్డు లోని శ్రీలక్ష్మీ నరసింహ నగర్ లోని సుమారు 30 కుటుంబాలు సంబరాలు జరుపుకున్నారు.

# జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

## పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు

### జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు

**న్యూఢిల్లీ, జనవరి 13 :** ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్ మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమ ర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా ఖర్చు చేశారు.



# భారత్‌లో పెరుగుతున్న హెచ్ఎంపీవీ వైరస్ కేసులు



**న్యూఢిల్లీ, జనవరి 13 :** భారత్‌లో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా మరోచిన్నారి ఈ వైరస్ బారిన పడింది. పుదుచ్చేరికి చెందిన చిన్నారికి హెచ్ఎమ్‌పీవీ వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఆరోగ్య శాఖ అధికారి రవిచంద్రన్ తెలిపిన వివరాల ప్రకారం.. సదరు చిన్నారి జ్వరం, దగ్గు, జలుబుతో ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం చిన్నారి వైద్య చికిత్సకు సహకరిస్తోందని చెప్పారు. కాగా, తాజా కేసుతో పుదుచ్చేరిలో హెచ్ఎమ్‌పీవీ కేసులు రెండుకు చేరాయి. గతవారం మూడేండ్ల చిన్నారి ఈ వైరస్ బారిన పడిన విషయం తెలిసిందే. చికిత్స తర్వాత పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యింది. తాజా కేసుతో కలిపి భారత్‌లో హెచ్ఎమ్‌పీవీ కేసులు 18కి చేరాయి.

# ప్రారంభమైన మహాకుంభమేళా

## తొలిరోజే కోటిన్నరమంది పుణ్యస్నానాలు

**ప్రయాగ్‌రాజ్,జనవరి13:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్‌రాజ్ లో ప్రారంభమైన మహా కుంభమేళా కు తొలిరోజే భక్తులు పోటెత్తారు. గంగ, యమున, సరస్వతీ నదుల సంగమంలో 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు. సోమవారంనాడు పుష్య పౌర్ణమి సందర్భంగా బీహార్, హర్యానా, బెంగాల్, ఒడిశా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి రావడంతో వివిధ ఘాట్లు కిటకిలలాడాయి. మహాకుంభమేళా వేలాదిగా తరలి వస్తున్న భక్తులకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభినందనలు తెలిపారు. పుష్యమాస పౌర్ణమి రోజున త్రివేణి సంఘంలో పవిత్ర స్నానాల కోసం విచ్చేసి సాధువులు, కల్పవాసీలు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 'మహా కుంభమేళా తొలిరోజు సనాతన




ధర్మాన్ని ఆచరించే 1.50 కోట్ల మంది స్వచ్ఛమైన త్రివేణీ జలాల్లో పవిత్ర స్నానాలు చేయడం ద్వారా ఈ పండుగను విజయవంతం చేశారు. ఇందుకు సహకరించిన మహాకుంభ మేళా అడ్మినిస్ట్రేషన్, ప్రయాగ్‌రాజ్ అడ్మినిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రయాగరాజ్, స్వచ్ఛాగ్రహీలు, గంగా సేవాదూత్‌లు, కుంభ్ సేవక్లు, మత-సామాజిక సంస్థలు, వివిధ వాలంటీర్లు, మిత్రులు, మీడియా ప్రపంచం సహా మహాకుంభ్‌తో మమేకమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలకు ధన్యవాదాలు తెలియజేస్తు?న్నాను' అని యోగి పేర్కొన్నారు.'మహాకుంభ్' భిన్నత్వంలో ఏకత్వం సందేశాన్ని చాటుతూ భిన్న సంస్కృతులను ఏకం చేస్తోందని యోగి ఆదిత్యనాథ్ ఒక ట్వీట్‌లో అభివ ర్ణించారు. సాంస్కృతీ సమ్మేళనం ఎక్కడుంటుందో విశ్వాసం, సామరస్యం అక్కడే ఉంటుందన్నారు. ప్రయోగ్‌రాజ్ సనాతన ధర్మానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పారు. కాగా, తెల్లవారుజాము నుంచి దట్టమైన పొగమంచు, తీవ్రమైన తరలివచ్చారు.

# తెలుగు ప్రజలకు సిఎంల శుభాకాంక్షలు

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బాబు, రేవంత్

**హైదరాబాద్,జనవరి13:** కొత్త ఏడాదిలో వచ్చే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరిగే ఈ పండుగ తొలిరోజు భోగి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు తెలుగు ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భోగిమంటలతో సమస్యలు తీరిపోయి ప్రతి ఇంటా భోగ భాగ్యాలు కలగాలని ఇద్దరు సీఎంలు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికి సీఎం చంద్రబాబు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి





సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతి నిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికి మరొక్క మారు భోగి పండుగ శుభాకాంక్షలు.' అని ట్వీట్ చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుగు ప్రజలకు భోగి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు చెప్తూ ఇలా ట్వీట్ చేశారు. 'పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపుతూ, కొత్త కాంతులు పంచే భోగి మంటలు... ప్రజా పాలన తెచ్చిన మంచి ట్వీట్ చేశారు.

# తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ సీఎం కేసీఆర్

**హైదరాబాద్, జనవరి 13 :** రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి రైతులు, వ్యవసాయానికి ప్రత్యేకమైన పండుగ అని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యవసాయానికి పండుగ శోభ సంతరిం చుకుందన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. 'పండిన పంటల రాశులతో ఇండ్లు కళకళలాడుతుంగా, రైతుల జీవితాల్లో సంక్రాంతి శోభ నిండుదనాన్ని సంతరించుకుంటుంది. నూతన తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండుగ కావాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు ప్రారంభించింది. రైతు సంక్షేమమే తొలి ప్రాధాన్యతాంశంగా నాడు అమలు చేసిన కార్యాచరణ పదేండ్ల అనతికాలంలోనే సత్ఫలితాలు ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా పథకాలు పటిష్ఠంగా అమలు చేశాం. తద్వారా సాధించిన వ్యవసాయ ప్రగతి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రశంసలు అందుకుంది. దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపామని తెలిపారు. కుల వృత్తులకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, శోభను నింపింది.



# ఇచ్చిన హామీలు పూర్తి చేస్తాం

## మంచి పనులు చేసి శభాష్ అనిపించుకుంటాం

### సాగునీటి సమస్యలను తీర్చేలా కార్యాచరణ
### పది నియోజకవర్గాలకు నీరందించే బాధ్యత మాదే
### మంచుకొండ ఎత్తిపోతల పథకానికి మంత్రుల శంకుస్థాపన



**ఖమ్మం,జనవరి13 :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రులు స్పష్టం చేశా రు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తా మన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ. పది వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే.. పాలేరుకు గోదావరి జలాలు వస్తాయన్నారు. ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలు సస్యశ్యామలం చేయాలన్నదే తన రాజకీయ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# సందడిగా కైట్ ఫెస్టివల్

## చిన్న పెద్ద తేడా లేకుండా వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

**హైదరాబాద్, జనవరి 13 :** సంక్రాంతి పండుగ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ముగ్గులు.. ఆ తరువాత పతంగులు. సంక్రాంతి సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా కైట్స్ ఎగురవేస్తుంటారు. మహిళలు ఇంటి ముందు పెద్ద పెద్ద ముగ్గులతో పండుగను జరుపుకోగా.. మగవారు పతంగులు ఎగురవేస్తూ ఆడి పాడి ఎంజాయ్ చేస్తుంటారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా పతంగులు ఎగురవేస్తుంటారు. అలాగే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పలు చోట్ల కైట్స్ ఫెస్టివల్స్‌ను నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడకు చేరుకుని పతంగులు ఎగురవేస్తారు. ఒకరితో ఒకరు పోటీ పడి మరీ



గాలిపటాలను ఎగురవేస్తారు. వివిధ రకాల పతంగులు ప్రస్తుతం మార్కెట్లలో లభిస్తున్నాయి. ఇక చిన్న పిల్లల జోష్ మామూలుగా ఉండదు. ఇంట్లోని తమ తండ్రి, అన్నలతో కలిసి పిల్లలు కైట్స్‌ను ఎగురవేస్తూ ఆనందిస్తుండగా.. యువత తమ స్నేహితులతో కలిసి పతంగులు ఎగురవేస్తారు. అలాగే కైట్స్ ఫెస్టివల్‌ను డీజే మోతతో హోరెత్తిస్తుంటారు. మరోవైపు హైదరాబాద్‌లో పతంగుల సందడి మొదలైంది. సిటీలోని పలు ప్రాంతాల్లో కైట్స్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నారు. డీజే హోరు మధ్య భవనాలపై పతంగులు ఎగురుస్తున్నారు యువత. పోటాపోటీగా పతంగులు ఎగరేస్తూ యువత సందడి చేస్తోంది.

# తిరుమలలో మరో అపశృతి.. లడ్డూ కౌంటర్‌లో ఎగిసిపడ్డ అగ్నికీలలు



**తిరుమల :** తిరుమల తిరుపతి దేవస్థానంలో మరో అపశృతి చోటు చేసుకుంది. మొన్న వైకుంఠ ఏకాదశి టోకెన్ల కోసం జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆ ఘటన మరువక ముందే.. మరో ప్రమాదం సంభవించింది.
తిరుమల లడ్డూ ప్రసాదం అందజేసే కౌంటర్ల వద్ద ఉన్నట్టుండి ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. దీంతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురై పరుగులు తీశారు. ఈ అగ్నిప్రమాద ఘటన 47వ నెంబర్ లడ్డూ కౌంటర్‌లో చోటు చేసుకున్నట్లు టీటీడీ సిబ్బంది ధృవీకరించారు. లడ్డూ టోకెన్లు జారీ చేసి కంప్యూటర్‌కు సంబంధించిన యూపీఎస్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు. యూపీఎస్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు ఎగిసిపడ్డాయని తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. దీంతో టీటీడీ సిబ్బంది, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# అధికారిక లాంఛనాలతో మందా జగన్నాథం అంత్యక్రియలు



**హైదరాబాద్ :** నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జగన్నాథం అంత్యక్రియలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది.గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మందా జగన్నాథం.. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతిచెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. మందా జగన్నాథం భౌతికకాయాన్ని నిమ్స్ నుంచి హైదరాబాద్‌లోని చంపాపేట్‌కు తరలించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సంతోష్‌నగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు తెలిపారు.వైద్యవృత్తి నుంచి రాజకీయాల్లోకి..జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం, ప్రస్తుత ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో పెద్దపుల్లయ్య- మంద సవారమ్మ దంపతులకు 1951 మే 22వ తేదీన మందా జగన్నాథం జన్మించారు. ఆయన తండ్రి నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీలో మెకానికల్ విభాగంలో వాచ్‌మెన్‌గా, తల్లి సవారమ్మ హిల్‌కాలనీలో ఆఫీస్ అటెండెంట్‌గా పని చేశారు. విద్యాభ్యాసం అనంతరం వైద్య వృత్తిలో కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ నుంచి పోటీచేసి నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా కొనసాగారు. తర్వాత కొంతకాలానికి కాంగ్రెస్ పార్టీలో చేరారు.
1996, 1999, 2004, 2009 ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు. 2014 మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అడుగు జాడల్లో నడిచారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంపీ పదవిని త్యాగం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆయన కుమారుడికి అలంపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, మందా జగన్నాథం నాగర్‌కర్నూల్ ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ నుంచి బరిలో దిగగా, విజయం వరించలేదు. అయినా కేసీఆర్ వెంటే ఉన్నారు. ఆయన సేవలను గుర్తించిన కేసీఆర్ ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ప్రతినిధిగా క్యాబినెట్ హోదాలో రెండుసార్లు అవకాశం కల్పించారు. మందా జగన్నాథంకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మంద జగన్నాథం మృతితో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.

# మరో చిన్నారికి పాజిటివ్.. భారత్‌లో 18కి చేరిన కేసులు



**హైదరాబాద్ :** భారత్‌లో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా మరోచిన్నారి ఈ వైరస్ బారిన పడింది. పుదుచ్చేరికి చెందిన చిన్నారికి హెచ్ఎమ్‌పీవీ వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.ఆరోగ్య శాఖ అధికారి రవిచంద్రన్ తెలిపిన వివరాల ప్రకారం.. సదరు చిన్నారి జ్వరం, దగ్గు, జలుబుతో ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం చిన్నారి వైద్య చికిత్సకు సహకరిస్తోందని చెప్పారు. కాగా, తాజా కేసుతో పుదుచ్చేరిలో హెచ్ఎమ్‌పీవీ కేసులు రెండుకు చేరాయి. గతవారం మూడేండ్ల చిన్నారి ఈ వైరస్ బారిన పడిన విషయం తెలిసిందే. చికిత్స తర్వాత పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యింది. తాజా కేసుతో కలిపి భారత్ హెచ్ఎమ్‌పీవీ చేరాయి.

# మహా కుంభమేళాలో ములాయం సింగ్ విగ్రహం.. సమాజ్‌వాదీ పార్టీపై తీవ్ర విమర్శలు



**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వద్ద మహా కుంభమేళా సోమవారం ఉదయం ప్రారంభమైంది. ఈ కుంభమేళాలో యూపీ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు ములాయం సింగ్ యాదవ్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ విగ్రహాన్ని ప్రతిష్టించడంతో సమాజవాదీ పార్టీ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటుంది. ములాయం విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో సాధువులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ములాయం సింగ్ యాదవ్ స్మృతి సేవా సంస్థాన్ సెక్టార్ 16లోని శిబిరంలో ఏర్పాటు చేశారు. రెండు నుంచి మూడు అడుగుల ఎత్తులో ఉన్న ములాయం విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించినట్లు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు మాతా ప్రసాద్ పాండే ఆదివారం తెలిపారు.అయితే ములాయం విగ్రహా ఏర్పాటును అఖిల భారతీయ అఖార పరిషత్ తీవ్రంగా విమర్శించారు. పరిషత్ అధ్యక్షుడు మహంత్ రవీంద్ర పూరి మాట్లాడుతూ.. ములాయం సింగ్ యాదవ్ హిందూ వ్యతిరేకి అని మండిపడ్డారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఆయన పని చేశారని విమర్శలు గుప్పించారు. ములాయం విగ్రహం ఏర్పాటుకు మేం వ్యతిరేకం కాదు.. ఆయన యూపీకి సీఎంగా పని చేశారు. కానీ మహా కుంభమేళాలో ములాయం విగ్రహాన్ని ప్రతిష్టించడం సరికాదు. ఈ విగ్రహా ఏర్పాటుతో యూపీలో ఆయన చేసిన అరాచకాలు, అల్లర్లు, మతవిద్వేషాలు గుర్తుకు వచ్చేలా ఉందన్నారు. ఈ దేశ ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు ఎస్పీ నేతలు. రామమందిర ఉద్యమంలో ఆయన సహకారం ఏమిటో అందరికీ తెలుసు. ఆయన ఎప్పుడూ హిందూ వ్యతిరేకి, సనాతన ధర్మానికి వ్యతిరేకి, ముస్లింలకు అనుకూలంగా ఉండేవారు అని రవీంద్ర పూరి పేర్కొన్నారు.ములాయం సింగ్ యాదవ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి మూడు సార్లు ముఖ్యమంత్రిగా పని చేశారు. కేంద్ర మాజీ రక్షణ శాఖ మంత్రిగా కూడా సేవలందించారు. 10 సార్లు ఎమ్మెల్యేగా, ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. మెయిన్‌పురి, అజాంఘర్ నియోజకవర్గాల నుంచి అసెంబ్లీ, పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారు.

# ఆరేళ్ల బాలికపై 14 ఏళ్ల బాలుడి దురాగతం



**అనకాపల్లి :** శనివారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ దురాఘతం ఆదివారం వెలుగులోకి వచ్చింది.

అనకాపల్లి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఎలమంచిలి మండలం ఏటికొప్పాకలో ఐదేళ్ల బాలికపై 14 ఏళ్ల బాలుడు అత్యాచారానికి ఒడిగట్టాడు. శనివారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ దురాఘతం ఆదివారం వెలుగులోకి వచ్చింది.
పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బాలిక అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటోంది. శనివారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటుండగా, అదే గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలుడు ఆట పేరుతో తన ఇంట్లోకి తీసుకువెళ్లాడు. ఆ సమయంలో బాలుడి తల్లిదండ్రులు ఎవరూ లేకపోవడంతో బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు.బాలిక ఇంటికి వెళ్లి జరిగిన సంఘటనను తల్లికి చెప్పింది. గ్రామపెద్దలు బాలుడి తల్లిదండ్రులను పిలిపించి మందలించడంతోపాటు పోలీసులకు సమాచారమిచ్చారు. విషయం తెలిసిన వెంటనే ఎలమంచిలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పరవాడ డీఎస్పీ సత్యనారాయణ ఆదివారం గ్రామానికి వెళ్లి బాధితురాలి తల్లిదండ్రులతో మాట్లాడారు. బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం విశాఖ కేజీహెచ్ కు తరలించారు. నాలుగు నెలల క్రితం అనకాపల్లి జిల్లాలోనే బాలికపై హత్యాచారం జరిగింది. ఈ సంఘటనను ఎవరూ మరచిపోకముందే మరో దురాగతం చోటుచేసుకోవడం సంచలనంగా మారింది. బాలికలు, మహిళలపై అత్యాచారాలు

# 'కనువిందు - పసందు'... హైదరాబాద్ లో కైట్ స్వీట్ ఫెస్టివల్!

**హైదరాబాద్ :** ఈ సందర్భంగా ఈ ఫెస్టివల్ లో ఉన్న ప్రత్యేకతలు ఏమిటనేది ఇప్పుడు చూద్దామ్...!విశ్వనగరంగా అభివృద్ధి చెందిన, మరింత చెందుతున్న హైదరాబాద్ లో సంక్రాంతి వేళ అటు కనులకు, ఇటు జిహ్వాకు సంతోషాన్నిచ్చే.. సంక్రాతి సంబరాలను అంబరానికి తీసుకెళ్లే విధంగా ఏడో ఎడిషన్ ఇంటర్నేషనల్ కైట్ స్వీట్ ఫెస్టివల్ జరగనుంది. ఈ సందర్భంగా ఈ ఫెస్టివల్ లో ఉన్న ప్రత్యేకతలు ఏమిటనేది ఇప్పుడు చూద్దామ్...!అవును... ఏడో ఎడిషన్ ఇంటర్నేషనల్ కైట్ స్వీట్ ఫెస్టివల్ సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ నుంచి నుంచి 15వ తేదీ వరకు (భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో) సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో జరగనుంది. ఈ సందర్భంగా ఈ ఉత్సవాలకు సంబంధించిన ప్రత్యేకతలు హాట్ టాపిక్ గా మారాయి.తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాల్లో 16 దేశాల నుంచి సుమారు 47 మంది అంతర్జాతీయ, 14 రాష్ట్రాల నుంచి 60 మంది కైట్ క్లబ్ సభ్యులు గాలిపటాలు ఎగురవేయనున్నారు. సంక్రాంతి సంబరాలను అంబరానికి తీసుకెళ్లే ఈ కార్యక్రమానికి సుమారు 15 లక్షల మంది సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నారు.ఇక స్వీట్ల విషయానికొస్తే... ప్రపంచంలోని సుమారు 10 దేశాలకు, దేశంలోని సుమారు 25కు పైగా రాష్ట్రాలకు చెందిన స్వీట్లతో పాటు తెలంగాణ సంప్రదాయ స్వీట్లకు సంబంధించిన 1000 వరకూ స్టాల్స్ లో అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు చేనేత, హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సందర్భంగా నిర్వహించనున్నారు.ఈ మేరకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ఫెస్టివల్ కార్యక్రమానికి చెందిన వివరాలు తెలియజేశారు. ఈ ఫెస్టివల్ లో అందరికీ ప్రవేశం ఉచితం అని.. అందరూ ఆహ్వానితులే అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో హైద్రబాద్ లోనే కాకుండా.. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని



గ్రామీణ ప్రాంతాల్లో కూడా వీటిని నిర్వహిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా స్పందించిన పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్... తెలంగాణ విశిష్టతను చాటిచెప్పే ఈ ఉత్సవం దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఓ ప్రత్యేక కార్యక్రమం అని అన్నారు.

# జమిలి వస్తే ప్రాంతీయ పార్టీలు బంద్ ?

**హైదరాబాద్ :** అయితే బీజేపీ జమిలి ఎన్నికలు పెదితే ఈ హిస్టరీ కలిగిన ప్రాంతీయ పార్టీలు అన్నీ కూడా దుకాణాలు బంద్ చేసుకోవాల్సిందే అని అంటున్నారు.దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలన్నది బీజేపీ పట్టుదల. ఆ విషయంలో బీజేపీ ఎక్కడికీ తగ్గదు. అసలు ఒకటి అంటే బీజేపీకి చాలా ఇష్టం. ఒకే దేశం ఒకే పన్ను అని జీఎస్టీని తెచ్చింది ఒకే నేషన్ ఒకే రేషన్ అని మరోటి తెచ్చింది. దేశమంతా ఒక్కటే అనడం వరకూ బాగానే ఉన్నా భారత్ లో భిన్నత్వం ఉంది. అది ఏకత్వం వైపుగా సాగినా ఎవరి భావాలు ఎవరి ఆలోచనలూ వారికి ఉంటాయి.ఒక్కో రాష్ట్రంలో ఒక్కో ఆలోచనలు. ఆ విధంగా అనేక ప్రాంతీయ పార్టీలు పురుడు పోసుకుని నేటికీ మేటిగా రాజకీయాలల్లో జాతీయ పార్టీల సరిసాటిగా కొనసాగుతున్నాయి. తమిళనాడులో డీఎంకే చరిత్ర ఎంభై ఏళ్ళు ఉంటే అన్నా డీఎంకే చరిత్ర అర్ధ శతాబ్దం ఉంది. ఏపీలో టీడీపీ హిస్టరీ ఫార్టీ ఇయర్స్ దాటేసింది. తెలంగాణాలో గులాబీ పార్టీ పాతికేళ్ల ప్రస్తానానికి చేరువ అవుతోంది. ఏపీలో మరో పార్టీ వైసీపీ పుట్టి దశాబ్దన్నర అవుతోంది. జనసేన పదేళ్ళు పై దాటేసింది.ఇక శివసేనవంటి పార్టీలు చూస్తే షష్టి పూర్తికి దగ్గరలో ఉన్నాయి. కర్ణాటక్లో దేవేగౌడా జేడీఎస్ వంటి వాటికి దశాబ్దాల చరిత్ర ఉంది. ఎంఐఎం లాంటి పార్టీలు తీసుకున్నా




ఘనమైనవే. మాయావతి మమతా బెనర్జీ పార్టీలు కానీ ఆప్ కానీ శరద్ పవార్ పార్టీ కానీ ఇవన్నీ దేశ రాజకీయాల్లో కీలకంగా ఉంటున్నాయి. ఇక బీహార్ లో నితీష్ కుమార్ జేడీయూ అయితే దశాబ్దాల హిస్టరీ తనదే అంటోంది.ఆర్జేడీ ది మూడున్నర దశాబ్దాల పై మాట. యూపీలో ఎస్పీకి అంతే హిస్టరీ ఉన్నది.అయితే బీజేపీ జమిలి ఎన్నికలు పెదితే ఈ హిస్టరీ కలిగిన ప్రాంతీయ పార్టీలు అన్నీ కూడా దుకాణాలు బంద్ చేసుకోవాల్సిందే అని అంటున్నారు. సీపీఎం పొలిట్ బ్యూరో మెంబర్ అయిన బీవీ రాఘవులు అయితే ప్రాంతీయ పార్టీలు ఇప్పటికైనా ఆలోచించి జమిలి బిల్లుకు మద్దతు ఇవ్వకూడదని అంటున్నారు.బీజేపీ ఏదో విధంగా చిన్నా చితకా పార్టీలను మచ్చిక చేసుకుని జమిలి బిల్లుని పార్లమెంట్ లో నెగ్గించుకునే ప్రయత్నంలో ఉందని ఆయన ఆరోపిస్తున్నారు. దాని కోసం 189వ రాజ్యాంగ సవరణ చేయాలని ఆయన అన్నారు. ఆ దిశగా బీజేపీ ప్రయత్నాలు అయితే గట్టిగా సాగుతున్నాయని అన్నారు.ఒక్కసారి కనుక జమిలి బిల్లుకు ఆమోద ముద్ర పడితే కనుక ప్రాంతీయ పార్టీలకు చెల్లు అని ఆయన హెచ్చరిస్తున్నారు. అందుకే అన్ని పార్టీలు ఒకే త్రాటి మీదకు వచ్చి జమిలి బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అయితే ఏపీలో టీడీపీ వైసీపీ జనసేన జమిలికి జై కొడుతున్నాయని అంటున్నారు.బీఆర్ఎస్ కూడా జమిలి ఎన్నికల విషయంలో బయటకు ఏమీ మాట్లాడడం లేదు, ఆ మౌనం వెనక వ్యూహం ఏమిటో తెలియదు. బీజేపీ అయితే సెలెక్ట్ కమిటీకి బిల్లుని పంపించినా సరైన టైం చూసుకుని బిల్లుని పార్లమెంట్ ముందుకు తెస్తుందని అంటున్నారు. బహుశా అది బడ్జెట్ సెషన్ లో కావచ్చు అని అంటున్నారు. అదే జరిగితే మాత్రం బీజేపీ జమిలి ఆమోదం పొందడం ఖాయం. అపుడు ప్రాంతీయ పార్టీలకు ఉనికి దెబ్బ తింటుందా ఏమో. ఇప్పటి నుంచే ఆలోచించుకోవాలేమో.

# మరీ అంత అహంకారమా... స్టాలిన్ మీద ఫైర్

తమిళనాడు: ఇది జరిగి నాలుగైదు రోజులు పై దాటింది. ఇపుడు రాజ్ భవన్ నుంచి గవర్నర్ ఆర్ ఎన్ రవి కౌంటర్ ఇచ్చారు. రాజ్యాగం అంటే ఎవరు ఏమిటి అంటే రాష్ట్రపతిని గవర్నర్ ని చూపిస్తారు. వారు నడిచే రాజ్యాంగం అని చెబుతారు. సజీవ రాజ్యాంగం అని కూడా అంటారు. అయితే ఒక గవర్నర్ కి ముఖ్యమంత్రికి మధ్య పొరపొచ్చాలు వచ్చి అవి హద్దులు దాటేసి మరింతగా పెరిగి పెచ్చరిల్లితే ఏమవుతుంది అంటే తమిళనాడు వైపే అంతా చూడాలని అంటున్నారు.తమిళనాడులో గవర్నర్ ఆర్ఎన్ రవికి స్టాలిన్ ప్రభుత్వానికి మధ్య డైలాగ్ వార్ సాగుతొంది. ముఖ్యమంత్రి గవర్నర్ ని విమర్శించారు. ఆయనవి పిల్ల చేష్టలు అన్నారు. ఆయనకు తమిళనాడు అభివృద్ధి అయితే అసలు జీర్ణం కావడంలేదు అన్నారు. ఆయన తమిళ సభను అవమానించారని కూడా హాట్ కామెంట్స్ చేశారు.ఇది జరిగి నాలుగైదు రోజులు పై దాటింది. ఇపుడు రాజ్ భవన్ నుంచి గవర్నర్ ఆర్ ఎన్ రవి కౌంటర్ ఇచ్చారు. అంత అహంకారమేంటి అని డైరెక్ట్ గా సీఎం స్టాలిన్ ని ప్రశ్నించారు. తాను చెప్పినది ఏంటి స్టాలిన్ విమర్శిస్తున్నది ఏంటి అని ఆయన మండిపడ్డారు.ఒక



అసెంబ్లీలో జాతీయ గీతాన్ని గౌరవించాలని తాను చెప్పాను అన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రాధమిక విధులు పాటించాలని తాను చెబితే అది తప్పు అని అసంబద్ధమని డీఎంకే నేతలు అంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పైగా తానవి చిన్న పిల్లల చేష్టలు మాట్లాడడమేంటి అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు.భారత దేశం కంటే సర్వోన్నతమైనది వేరేది లేదు అని ఆయన గుర్తు చేశారు.

అంతే కాదు రాజ్యాంగమే అత్యున్నతమైనది అదే గట్టి విశ్వాసం అన్నారు. దానిని గ్రహించకుండా భారత్ ను ఓ దేశంగా గుర్తించని రీతిలో దేశ రాజ్యాంగాన్ని కూడా అగౌరవపరుస్తున్నారంటూ స్టాలిన్ పై విమర్శనాస్త్రాలు గవర్నర్ ఘాటు విమర్శలు చేశారు.
మరీ అంత అహంకారం పనికిరాదు అని చురకలు అంటించారు. కొత్త ఏడాదిలో తమిళనాడు అసెంబ్లీని సమావేశపరచినపుడు గవర్నర్ రవి ప్రసంగించకుండా వెళ్ళిపోయారు సభను అవమానపరచారు అని డీఎంకే అంటోంది. అలా కాదు రాజ్యాంగాన్నే గౌరవించడం లేదని గవర్నర్ కౌంటర్ ఎటాక్ చేస్తున్నారు.దీనిని చూసిన మీదట ఈ మాటల మంటలు చల్లారేవి అయితే కావు అనే అంటున్నారు.
ఈ విషయంలో ఎవరిది తప్పు ఎవరిది ఒప్పు అనే దాని కంటే రెండు అత్యున్నత పదవులలో ఉన్న వారు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఉన్నత స్థానాలలో కొలువు తీరిన వారి మధ్య ఈ రకమైన విభేదాలు రావడం వాంఛనీయం కాదనే అంటున్నారు. మరి దీనిని ఎండ్ కార్డు పడుతుందా లేక కంటిన్యూ అవుతుందా అంటే రెండవదే నిజమని అంటున్న వారే ఎక్కువగా ఉన్నారు.

# ఆంధ్రా అల్లుడికి 130 రకాల తెలంగాణ వంటలతో అదరగొట్టారు



**హైదరాబాద్ :**కొత్తగా పెళ్లైన వేళలోనూ.. పండక్కి ఊరికి వచ్చే కొత్త అల్లుడికి భారీగా వంటలు చేసి పెట్టే అత్తారింటి ముచ్చట్లు అప్పుడప్పుడు బయటకు వస్తుంటాయి.మర్యాదలకు గోదారోళ్లు ఎంత ఫేమస్ అన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కొత్తగా పెళ్లైన వేళలోనూ.. పండక్కి ఊరికి వచ్చే కొత్త అల్లుడికి భారీగా వంటలు చేసి పెట్టే అత్తారింటి ముచ్చట్లు అప్పుడప్పుడు బయటకు వస్తుంటాయి. అలాంటి మర్యాదలకు ఈసారి హైదరాబాద్ వేదికైంది. ఆంధ్రా అల్లుడు సంక్రాంతికి హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా 130 రకాల తెలంగాణ వంటకాల్ని చేసి.. అల్లుడి ఎదుట పెట్టేసిన వైనం ఆసక్తికరంగా మారింది. దీనికి సంబంధించిన ఫోటో వైరల్ అయ్యింది.
ఆంధ్రా అల్లుడికి హైదరాబాద్ లోని అత్తారింట్లో మర్యాదలు ఆసక్తికరంగానే కాదు అబ్బురపడేలా ఉన్నాయి. కాకినాడకు చెందిన అల్లుడికి పెళ్లైన తర్వాత పండక్కు ఇంటికి వచ్చిన అల్లుడికి అత్తమామలు 130 రకాల వంటకాలతో భారీ విందును ఏర్పాటు చేసి అబ్బురపరిచారు. హైదరాబాద్ లోని సరూర్ నగర్ సమీపంలోని శారదానగర్ లో ఉండే క్రాంతి – కల్పన దంపతులకు ఇద్దరు అమ్మాయిలు. పెద్ద కుమార్తెను కాకిడాకు చెందిన మల్లికార్జున్ తో నాలుగు నెలల క్రితమే పెళ్లి చేశారు.తొలిసారి సంక్రాంతికి అల్లుడు తమ ఇంటికి వస్తున్న వేళ.. అతగాడ్ని సర్ ప్రైజ్ చేసేందుకు భారీ విందును సిద్ధం చేశారు. అతగాడికి తెలీకుండానే 130 రకాల భారీ మెనూను ప్రిపేర్ చేసి.. భోజనం కోసం రమ్మని చెప్పి.. భారీ విస్తరాకులో వడ్డించిన ఈ వంటల్ని చూసి అవాక్కు కావటం అల్లుడి వంతైందని. ఇందులో పిండి వంటలతో పాటు నాన్ వెజ్ వంటకాలు కూడా ఉన్నాయి.

# కార్చిచ్చు వేళ అందినకాడికి దోచుకుంటున్న దొంగలు.. 29 మంది అరెస్ట్



**అమెరికా:**అమెరికాలో కార్చిచ్చుబీభత్సం సృష్టిస్తోంది. ఈ వైల్డ్‌ఫైర్ కారణంగా అమెరికాలోని సంపన్నుల నగరంగా పేరొందిన లాస్ ఏంజెల్స్ మరభూమిని తలపిస్తోంది. ఖరీదైన ఇళ్లు, కార్లు, విలువైన సామగ్రి మంటల్లో కాలిబూడిదవుతున్నాయి. చాలా మంది ధనవంతులు, సెలబ్రిటీలు తమ సామాన్లు, కార్లను ఇళ్లలోనే వదిలేసి బతుకుజీవుడా అంటూ సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. ఈ విపత్తును కొందరు అవకాశంగా చేసుకొని దోపిడీలకు పాల్పడుతుండటం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది.బిలియనీర్లు, హాలీవుడ్ స్టార్స్ వదిలేసి వెళ్లిన ఇళ్లను దోపిడీ దొంగలు దోచుకుంటున్నారు. ఇప్పుడు స్థానిక పోలీసులకు ఇది ఓ సవాల్‌గా మారింది. కార్చిచ్చు కారణంగా జనాలను రక్షించడంతోపాటు ఇటు దొంగతనాలను అరికట్టాల్సి రావడంతో తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటి వరకూ దొంగతనాలకు పాల్పడుతున్న 29 మందిని అరెస్ట్ చేశారు. అందులోని ఓ వ్యక్తి పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఏకంగా అగ్నిమాపక సిబ్బంది వేషం ధరించి మరీ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వారందరినీ అరెస్ట్ చేశారు. దొంగతనాలను అరికట్టేందుకు షరీఫ్ డిపార్ట్‌మెంట్ గస్తీలను నిర్వహిస్తోంది.24కు పెరిగిన కార్చిచ్చు మృతులువేగంగా వీస్తున్న గాలులతో మంటలు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో వేలాది ఇండ్లు కాలి బూడిదవుతున్నాయి. లక్షల కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లుతోంది. ప్రాణనష్టం సైతం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం.. కార్చిచ్చులో మరణించిన వారి సంఖ్య 24కు పెరిగింది. మరణించిన వారిలో అత్యధికంగా ఏటోన్ ఫైర్‌లోనే 16 మంది కాగా, పాలిసేడ్స్‌లో 8 మంది ఉన్నారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇక ఈ అగ్ని ప్రమాదాల్లో సుమారుగా 16 మంది తప్పిపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. మంటల ధాటికి ఇప్పటి వరకూ 12,000 నిర్మాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అంతేకాదు, పాలిసేడ్స్‌లో 23,707, ఏటోన్‌లో 14,117ఎకరాలు, కెన్నెత్‌లో 1,052, ముర్సెట్‌లో 779 ఎకరాలు పేర్కొంది.

# రూ.10 కోసం అంత పెద్దాయన్ను కండక్టర్ అలా కొట్టడమా?



రాజస్థాన్ :ఈ వివాదానికి సంబంధించిన ఇద్దరి వాదనల్ని విన్నప్పుడు.. అవసరానికి మించిన అత్యుత్సాహంతో వ్యవహరించిన కండక్టర్ తీరు తప్పు పట్టేలా ఉండటమే కాదు.. అతడిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.ఈ వీడియో చూసినంతనే అయ్యో అనిపించేస్తుంది. 75 ఏళ్ల పెద్ద వయస్కుడి విషయంలో బస్సు కండక్టర్ వ్యవహరించిన తీరు దారుణంగా ఉండటమే కాదు.. మరీ ఇంతలా బరితెగించాలా అన్న రీతిలో ఉందని చెప్పాలి. రాజస్థాన్ లోని జైపూర్ లో చోటు చేసుకున్న ఈ ఉదంతంలో కండక్టర్ దారుణంగా కొట్టింది మరెవరినో కాదు.. ఒక రిటైర్డు ఐఏఎస్ అధికారిని అన్న విషయం తెలిసినప్పుడు మనసుకు బాధ కలగటం ఖాయం. ఈ వివాదానికి సంబంధించిన ఇద్దరి వాదనల్ని విన్నప్పుడు.. అవసరానికి మించిన అత్యుత్సాహంతో వ్యవహరించిన కండక్టర్ తీరు తప్పు పట్టేలా ఉండటమే కాదు.. అతడిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.ఈ వివాదానికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రిటైర్డు ఐఏఎస్ అధికారి అయిన 75 ఏళ్ల ఆర్ మీనా ఆగ్రా రోడ్డులోని కనోటా బస్టాప్ వద్ద దిగాల్సి ఉంది. అయితే.. కండక్టర్ ఆ విషయాన్ని చెప్పకపోవటంతో డ్రైవర్ ముందుకు పోనిచ్చాడు. ఆ క్రమంలో బస్సు తర్వాతి స్టాప్ లో ఆగింది. దీంతో.. బస్ కండక్టర్ కు రిటైర్డు ఐఏఎస్ కు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అదనపు ఛార్జి కింద రూ.109 ఇవ్వాల్సింకూడా చూడకుండా అతడిపై తీవ్రంగా దాడి చేశారు. దీంతో.. బస్సులోని మిగిలిన ప్రయాణికులు కలుగజేసుకొని వారిని ఆపారు. ఈ తతంగాన్ని బస్సులో ఉన్న వ్యక్తి వీడియో తీశారు.తనపై దాడి జరిగిన ఘటనపై మీనా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన అధికారులు దాడి చేసిన కండక్టర్ ను ఘన్ శ్యామ్ శర్మగా గుర్తించారు. ప్రయాణికుడిపై దాడి చేసినందుకు సదరు కండక్టర్ ను జైపూర్ సిటీ ట్రాన్స్ పోర్టు సస్పెండ్ చేసినట్లుగా తెలుస్తోంది. ఈ తరహా మైండ్ సెట్ ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. తన తప్పేమీ లేకుండానే..
దెబ్బలు తిన్న రిటైర్డు ఐఏఎస్ అధికారి వైనం ఆవేదన కలిగిస్తు ఒదని చెప్పాలి. ఐఏఎస్ గా రిటైర్ అయి కూడా బస్సుల్లో ప్రయాణించటమంటే..
ఎంత సింపుల్ గా ఉంటారో అర్థమవుతుందని.. అలాంటి వారికి ఈ తరహా చేదు అనుభవాలు ఎదురు కావటం ఆవేదన కలిగించే అంశంగా చెప్పాలి.

# దేశం గర్వించేలా.. దుబాయ్‌లో అజిత్‌కుమార్ టీం ఆనందకర క్షణాలు



దుబాయ్ :కోలీవుడ్‌లో మల్టీ టాలెంటెడ్ స్కిల్స్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు అజిత్‌కుమార్ ఈ స్టార్ యాక్టర్ సినిమాలతో కోట్లాది మంది అభిమానులకు వినోదాన్ని అందించడమే కాదు తన రేసింగ్ స్కిల్స్‌తో యావత్ భారతదేశ గొప్పతనాన్ని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాడు. దుబాయ్ 24 సిరీస్‌లో భాగంగా అజిత్ కుమార్ టీం శనివారం జరిగిన ఎండ్యూరెన్స్ రేసు పాల్గొన్న విషయం తెలిసిందే. రేసింగ్‌లో అజిత్ కుమార్ టీం పోర్చే 992 కేటగిరీలో 3వ స్థానంలో నిలువగా.. దుబాయ్ 24%ఎ% సిరీస్‌లో 23వ ప్లేస్‌ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా అజిత్ కుమార్ రెపరెపలాడుతున్న మువ్వన్నెల జాతీయ జెండాను పట్టుకొని గ్యాలరీవైపుకు ఆనందంతో పరుగెత్తుకొచ్చాడు. అందరికీ భారత జెండాను చూపిస్తూ దేశమంతా గర్వించేలా చేశాడు. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.కార్ రేసింగ్‌లో టాప్ ప్లేస్‌లో నిలిచిన అజిత్ కుమార్ టీంకు అభిమానులు, ఫాలోవర్లు, రేసింగ్ లవర్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కొన్ని రోజులుగా దుబాయ్ కార్ రేసింగ్ కోసం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటుడగా అజిత్ కారు ట్రాక్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టడంతో భారీ ప్రమాదం తప్పింది. స్వల్ప గాయాలతో బయటపడ్డ అజిత్ కుమార్ తన టీంతో కలిసి ఏ మాత్రం తగ్గేదేలా అంటూ సత్తా చూపించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచాడు.అజిత్‌కుమార్ ప్రస్తుతం మగిజ్ తిరుమేని డైరెక్షన్‌లో విదాముయార్చి సినిమాలో నటిస్తున్నాడు. మరోవైపు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ కూడా చేస్తున్నాడు.

# పోటీ చేయనంటూ కిరణ్ కోరుకుంటున్న పదవేంటి ?



**రాయలసీమా :**ఇదిలా ఉంటే కిరణ్ రాజకీయంగా రిటైర్ అయితే కాలేదు. ఆయన బీజేపీ అధినాయకత్వం పెద్దలతో టచ్ లో ఉన్నారు.ఎన్నికల్లో పోటీ చేయాలి. విజయం సాధించాలి. అపుడు అనుకున్న అందలం దక్కుతుంది. బీజేపీలో చేరి రాజంపేట లోక్ సభ సీటు నుంచి 2024 ఎన్నికల్లో పోటీ చేసి ఓడారు ఉమ్మడి ఏపీ చివరి సీఎం బీజేపీ సీనియర్ నేత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి. ఒక వైపు ఏపీలో టీడీపీ కూటమి వేవ్ ఉధృతంగా వీచింది.అద్భుతమైన విధంగా విజయాలు ఆ పార్టీకి దక్కాయి. మెజారిటీలు చూస్తే అదిరిపోయాయి. అనూహ్యంగా రాయలసీమలో సైతం కూటమి జెండాలు పాతేశారు. చాలా మంది బీజేపీ నేతలు జనసేన నేతలు ఎమ్మెల్యేలు అయిపోయారు. అలాంటిది సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పాటు అనుచర గణం ఉన్నా కూడా కిరణ్ కుమార్ రెడ్డి ఓటమి పాలు కావడమేంటి అన్న చర్చ అయితే ఉంది.దానికి కిరణ్ కుమార్ రెడ్డి జవాబు ఏంటి అంటే తన లాంటి వారు ప్రస్తుతం ఎన్నికల్లో పోటీకి సరిపోరు అని. ఎన్నికల్లో పోటీ చేయాలీ అంటే చాలా చేయాలని ఆయన అంటున్నారు. డబ్బులను దోచుకున్న వాళ్ళలో కొందరు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ప్రజలు కూడా వారికే ఓటు వేస్తున్నారు అని కిరణ్ కుమార్ రెడ్డి అంటున్నారు. దాంతో ఎన్నికలు అంటేనే భయమేస్తోంది అని ఆయన అన్నారు. తాను రానున్న ఎన్నికల్లో పోటీ చేసేది ఉండదని ఆయన అంటున్నారు.ఇదిలా ఉంటే కిరణ్ రాజకీయంగా రిటైర్ అయితే కాలేదు. ఆయన బీజేపీ అధినాయకత్వం పెద్దలతో టచ్ లో ఉన్నారు. ఆయన అ మధ్యన రాజ్యసభ సీటు కోసం ప్రయత్నం చేశారు అని ప్రచారం సాగింది. ఆ విధంగా ఆయన కేంద్ర మంత్రి కావాలని భావిస్తున్నారు అని కూడా అంతా అనుకున్నారు.ఇపుడు చూస్తే ఎక్కడా రాజ్యసభ సీట్ల ఖాళీలు లేవు. అయితే ఇపుడు గవర్నర్ పోస్టు మీద కిరణ్ ఆశలు పెంచుకుంటున్నారా అన్న చర్చ సాగుతోంది. గవర్నర్ పోస్టుకు అయితే ఆయన హుందాగా రాజ్ భవన్ నుంచి పదవిని నిర్వహించగలరు అన్న వారూ ఉన్నారు.ఉమ్మడి ఏపీ వంటి పెద్ద స్టేట్ కి ముఖ్యమంత్రి పదవిని నిర్వహించిన కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేయను అంటూనే కేలక పదవులు ఆశిస్తున్నారా అన్న చర్చ అయితే సాగుతోంది. మరి బీజేపీలో చురుకుగా ఆయన పాల్గొనడం లేదని విమర్శలు ఉన్నాయి. కేంద్ర బీజేపీ కిరణ్ కి సముచితమైన స్థానం ఇస్తుందా ఆయన కోరుకుంటున్న రాజ్యసభ సీటు కానీ గవర్నర్ పదవి వంటివి కానీ ఇస్తారా అన్నది చర్చగా ఉంది. చూడాలి మరి ఈ విషయంలో ఏది నిజమవుతుందో.

# యూపీ సర్కారుకు కాసులు కురిపించనున్న మహాకుంభమేళా.. ఎన్ని లక్షల కోట్లో తెలుసా..?



**ఉత్తరప్రదేశ్ :**ఉత్తరప్రదేశ్ మహా కుంభమేళా ప్రారం భమైంది. తొలి రోజు ఉదయం గంగా య మునా సరస్వతి నదులు కలిసిన త్రివేణి సంగమం వద్ద దాదాపు 50 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ప్రపంచంలోనే అత్యధిక మంది సమ్మేళనమైన కార్యక్ర మంగా ఈ మహా కుంభమేళా రికార్డుల్లోకి ఎక్కనుంది. ఈ కుంభమేళాకు దాదాపుగా 45 కోట్ల మందికిపైగా భక్తులు తరలివస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఇది అమెరికా, రష్యా దేశాల జనాభా కంటే కూడా ఎక్కువ కావడం గమనార్హం.కుంభమేళా ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. అయితే ఇప్పుడు జరిగేది మహా కుంభమేళా. ఈ మహా కుంభమేళా 144 ఏళ్లకు ఒకసారి జరుగుతుంది. ఇవాళ ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ సర్కారును ఆర్థికంగా ఎంతో బలోపేతం చేయనుంది. ఈ 45 రోజుల మహా కుంభమేళా నిర్వహణ కోసం యూపీ సర్కారు రూ.7 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయిం చింది.అయితే మహా కుంభమేళాకు రూ.7 వేల కోట్లు ఖర్చు చేస్తే.. యూపీకి ఆదాయం రూపంలో దాదాపు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ భక్తులు 45 కోట్ల మంది రాకపోయినా 40 కోట్ల మందే వచ్చినా.. ఒక్కో భక్తుడు రూ.5 వేల చొప్పున ఖర్చు చేసినా రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నదని వారు చెబుతున్నారు. ఇక భక్తులు రూ.10 వేల చొప్పున ఖర్చు చేస్తే మొత్తం రూ.4 లక్షల కోట్ల ఆదాయం సమకూరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని తెలిపారు.కాగా 2019లో జరిగిన అర్ధ కుంభమేళా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. ఆ కుంభమేళాకు 24 కోట్ల మంది భక్తులు వచ్చారు. ఐదేళ్ల క్రితం 24 కోట్ల మంది భక్తులు వస్తేనే రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం వచ్చినప్పుడు.. ఈసారి 40 కోట్ల మంది కంటే ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రూ.2 లక్షల కోట్ల ఆదాయం రావడం అసాధ్యమేమీ కాదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

# ఆ వైరస్ పై చైనా తాజా ప్రకటన.. ప్రపంచమా ఊపిరి పీల్చుకో!

**న్యూఢిల్లీ:** కొవిడ్ మహమ్మారి దెబ్బకు.. వైరస్ మాట విన్నంతనే ప్రపంచం ఉలిక్కిపడుతోంది. రష్యాలోని కమ్యూనిస్టులకు జలుబు చేస్తే.. ఢిల్లీలో ఉన్న కామ్రేడ్స్ లకు తుమ్ములు వచ్చేవన్న ఎటకారం మాటలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తుంటాయి. ఇదెలా ఉన్నా.. చైనాలో ఏదైనా వైరస్ విరుచుకుపడుతుంటే.. యావత్ ప్రపంచం వణికిపోతోంది. కొవిడ్ మహమ్మారి దెబ్బకు.. వైరస్ మాట విన్నంతనే ప్రపంచం ఉలిక్కిపడుతోంది. ఇటీవల చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ తీవ్రత ఎక్కువగా ఉందన్న మాటతో పాటు.. అక్కడ భారీగా నమోదు అవుతున్న కేసుల లెక్కలు భారత్ తో పాటు.. ప్రపంచంలోని పలు దేశాలు వణికిన పరిస్థితి.
అయితే.. సదరు వైరస్ కొత్తదేమీ కాదని.. ఇరవై ఒక్క ఏళ్ల క్రితమే వచ్చిందని.. దానికి అంతలా భయపడాల్సిన అవసరం లేదని.. దాన్ని జాగ్రత్తగా డీల్ చేస్తే.. పెద్ద ప్రమాదం లేదన్న విషయాలు బయటకు వచ్చాయి. అంతేకాదు.. ఈ వైరస్ కారణంగా మరణాల రేటు కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు చెప్పటం.. అందుకు తగ్గట్లే మన దేశంలోని పరిస్థితులు ఉండటంతో అందరూ ఊపిరి పీల్చుకున్న పరిస్థితి.ఇదిలా ఉంటే తాజాగా ఈ వైరస్ మీద చైనా ఆరోగ్య శాఖ అధికారులు కీలక ప్రకటన చేశారు.తమ దేశంలోని ఉత్తర ప్రాంతంలో హెచ్ఎంపీవీ ఇన్ఫెక్షన్ రేటు తక్కువగా ఉందని పేర్కొన్నారు. నిర్ధరణ పరీక్షలు అందుబాటులోకి రావటంతో గత కొన్నేళు ్లగా ఈ కేసుల సంఖ్య పెరిగిందన్న చైనా సీడీసీ పరిశోధకురాలు.. "కొన్నేళ్లుగా ఈ కేసుల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం పాజిటివ్ కేసుల రేటు హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ఉత్తర చైనాలో ఈ రేటు తగ్గుతోంది. 14 ఏళ్లు.. అంతకంటే తక్కువ వయసులోని వారిలో పాజిటివ్ కేసుల రేటు తగ్గటం ప్రారంభమైంది" అంటూ గుడ్ న్యూస్ చెప్పారు. చైనా నుంచి వెలువడిన ప్రకటన.. ప్రపంచం ఊపిరి పీల్చుకోవటానికి అవకాశం ఇచ్చిందని చెప్పాలి.




# రైతు భరోసా రూ.15,000 ఇవ్వాలని బీఆర్ఎస్ నిరసన



**ఆదిలాబాద్ :** అధికారమే పరమావధిగా అమలకు సాధ్యంకాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న తీరుపై బీఆర్ఎస్ ఉద్యమ బాట పట్టింది. హామీల అమలు కోసం సబ్బండ వర్ణాలను కలుపుకొని కాంగ్రెస్ పాలనపై ఉద్యమిస్తున్నారు. తాజాగా. రైతు భరోసా కింద రూ.15000 అందజేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో ఆందోళన చేపట్టారు.మాజీ మంత్రి జోగురామన్న ఆధ్వర్యంలో అదిలాబాద్ బస్టాండ్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన మాట తప్పి మోసం చేసిందని జోగు రామన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు. కాగా, పోలీసులు శాంతియుతంగా నిరసన చేపడుతున్న జోగు రామన్న అడ్డుకున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# టీటీడీపై అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తీసుకుంటాం.. బీఆర్ నాయుడు హెచ్చరిక



**తిరుపతి:** తిరుపతిలో ఈ నెల 8వ తేదీన అత్యంత దురదృష్టకరమైన సంఘటన జరిగిందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. అలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా కట్టుది ట్టమైన చర్యలు తీసుకుంటున్నామి తెలిపారు. బోర్డు సభ్యులతో ఏర్పాటు చేసిన రెండు బృం దాలు బాధితులకు పరిహారం అంద జేశారని పేర్కొన్నారు. తిరుమలలో సోమవారం బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీపై కొన్ని ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని అన్నారు. తిరుమల అనేది కోట్లాది మంది హిందువుల మనోభావాలకు సంబంధించిన విషయమని తెలిపారు. వార్త ప్రచురణ, ప్రసారం చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని కోరారు. చేతిలో మీడియా ఉందని ఇష్టానుసారం అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీటీడీ పాలక మండలికి, అధికారులకు మధ్య విభేదాలు ఉన్నట్లు వస్తున్న వార్తలను బీఆర్ నాయుడు తీవ్రంగా ఖండించారు. అందరూ సమన్వయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆ సంఘటన మినహా మిగతా అన్ని ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఉన్నాయని చెప్పారు. భక్తులు ప్రశాంతంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటున్నారని తెలిపారు.

# ఐఈడీని పేల్చిన మావోయిస్టులు.. 10 ఏండ్ల బాలికకు తీవ్ర గాయాలు



**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో దారుణం జరిగింది. నడిరోడ్డుపై మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలడంతో.. ఓ పదేండ్ల బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించారు .చింతల్నార్ పోలీసు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం గ్రామ శివార్లలో మావోయిస్టులు ఐఈడీ బాంబును అమర్చారు. అయితే ఆదివారం సాయంత్రం ఆ రహదారి గుండా ఓ బాలిక నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ఐఈడీ పేలిపోయింది. దీంతో బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో తిమ్మాపురం గ్రామంతో పాటు ఆ పరిసర ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అక్కడ పోలీసులు కూంబింగ్ ముమ్మరం చేశారు. మావోయిస్టుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే బస్తర్ రీజియన్‌లో ఐఈడీలు అమర్చి పేల్చడం ఇటీవలి కాలంలో సాధారణమైపోయిందని పోలీసులు పేర్కొన్నారు. ఈ రీజియన్‌లో సుక్మా, బీజాపూర్, నారాయణపూర్ జిల్లాలతో పాటు మరో నాలుగు జిల్లాలున్నాయి. ఆదివారం బీజాపూర్ జిల్లాలో ఐఈడీ పేలడంతో ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. శనివారం ఓ సీఆర్పీఎఫ్ జవాన్ గాయపడ్డారు. జనవరి 10వ తేదీన నారాయణపూర్ జిల్లాలో ఐఈడీ పేలడంతో ఓ వ్యక్తి చనిపోయాడు. జనవరి 6న బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు ఐఈడీ పేల్చడంతో 8 మంది పోలీసులు, ఒక డ్రైవర్ ప్రాణాలు కోల్పోయారు.

# నేలచూపులు.. మరింత క్షీణించిన రూపాయి విలువ



**న్యూఢిల్లీ:** భారత కరెన్సీ సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 0.4 పైసలు క్షీణించి రూ.86.39 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటంతోపాటు అమెరికాలో ఉద్యోగ కల్పన పెరగడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది. అదేవిధంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల తగ్గింపు అంచనాలతో డాలర్ బలపడుతున్నది. గత నెలలో కొత్తగా 2.56 లక్షల మందికి ఉద్యోగాల కల్పన జరిగిందని యూఎస్ నాన్‌ఫార్మ్ పేరోల్స్ డాటా వెల్లడించింది. సర్వీస్ సెక్టార్, తయారీ రంగంలో 1.60 లక్షల ఉద్యోగాలను మాత్రమే కొత్తగా సృష్టించే అవకాశం ఉందని అంచనా వేసినప్పటికీ.. దానికి అదనంగా మరో ఉద్యోగాలు కల్పించడం కూడా డాలర్ బలపడటానికి కారణంగా మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. దీనికితోడు అమెరికా ట్రెజరీలకు ప్రాధాన్యం ఇస్తున్న విదేశీ ఇన్వెస్టర్లు భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకుంటున్నారు. ఇది మూలధన ప్రవాహానికి దారితీసింది. ఈ ఒక్క నెలలోనే విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి 4 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకున్నారు. దీంతో రూపాయిపై మరింత ఒత్తిడి పెరుగుతున్నది. అదేవిధంగా ట్రంప్ మరో వారం రోజుల్లో అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోనున్నారు. అధికారంలోకి వచ్చీరాగానే వాణిజ్యానికి సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటారనే అంచనాలు కూడా తోడవడంతో డాలర్ విలువ పెరుగుతూ వస్తున్నది. కాగా, గత మూడు నెలలుగా రూపాయి పతనం కొనసాగుతున్నది. రూపాయి క్షీణత మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, మార్చి నాటికి రూ.88కి పడిపోతుందని ఫారెన్ ఎక్స్చేంజ్ గ్లోబల్ హెడ్ బ్రాడ్ బెచెల్ అన్నారు.

# కుప్పకూలిన స్టాక్ మార్కెట్‌లు.. సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనం

**న్యూఢిల్లీ:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ ట్రేడింగ్ ప్రారంభంలోనే కుప్పకూలాయి. వరుసగా నాలుగోరోజు మార్కెట్‌లు నష్టపోయాయి. అన్ని సెక్టార్లలో అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ నిఫ్టీ 50 భారీగా పతనమయ్యాయి. బీఎస్ఈ సూచీ సెన్సెక్స్ 800 పాయింట్లకుపైగా క్షీణించి 76,500కు పడిపోయింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా 23,172 పాయింట్లకు దిగి వచ్చింది. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సెగ్మెంట్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవడంతో సూచీలపై ప్రతికూల ప్రభావం పడింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ 5 నిమిషాల్లోనే రూ.5 లక్షల కోట్లు ఆవిరై రూ.430 లక్షల కోట్ల నుంచి రూ.425 లక్షల కోట్లకు పడిపోయింది. గత నాలుగు సెషన్లలో చూస్తే ఇన్వెస్టర్ల సంపద ఏకంగా రూ.17 లక్షల కోట్లు ఆవిరైంది. ఇవాళ స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలకు కొన్ని ముఖ్యమైన కారణాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.



అవేంటంటే.. చమురు ధరలు..అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు గత మూడు నెలల్లోనే గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అమెరికా ఆంక్షలు రష్యా చమురు సరఫరాపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్, చైనా దేశాలకు రష్యా అధిక చము రును సరఫరా చేస్తోంది. రష్యా లక్ష్యంగా జో బైడెన్ చుమురు, గ్యాస్ సరఫరాపై ఆంక్షలు విధించారు. రూపాయి పతనంఅమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్ టైమ్ కనిష్టస్థాయికి అంటే రూ.86.27 కు పడిపోయింది. ముడి చమురు ధరలు పెరగడం, డాలర్ బలపడటం మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. ట్రంప్ విధానాలపై అనిశ్చితిఅమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న బాధ్యతలు చేపట్టనున్నారు. భారత్, చైనా సహా ఇతర దేశాలు లక్ష్యంగా ఆయన టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని ఆందోళనలు ఉన్నాయి. అయితే ఇది కచ్చితంగా జరుగుతుందని చెప్పే పరిస్థితి లేదు. ఒకవేళ టారిఫ్‌లు పెంచితే మాత్రం ఆసియా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం తప్పదు. విక్రయాలుఫారెన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు 2025లో జనవరి 10వ తేదీవరకే రూ.21,350 కోట్ల విలువచేసే షేర్లను విక్రయించారు. డిసెంబర్‌లో రూ.16,982 కోట్లతో పోల్చితే అధికంగా విక్రయాలు జరిపారు. అక్టోబర్ నుంచి వారు వరుసగా విక్రయాలు జరుపుతూనే ఉన్నారు.

# షాకు సవాలు విసిరిన కేజ్రీవాల్.. అలా చేస్తే ఎన్నికల్లో పోటీ చేయరట

**న్యూఢిల్లీ:** ఇదిలా ఉండగా.. ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీ రాష్ట్ర అధికార.. విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికల గంట మోగిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఇదిలా ఉండగా.. ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీ రాష్ట్ర అధికార.. విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఢిల్లీలోని అన్ని మురికివాడల కంటే.. కేజ్రీవాల్ నివసించిన శీష్ మహల్ టాయిలెట్ల ఖరీదే ఎక్కువన్న వ్యాఖ్యను ఆ మధ్యన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నోట రాగా.. తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా నోటి నుంచి వచ్చాయి. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కేజ్రీవాల్ తిప్పి కొట్టారు. అమిత్ షాను ఉద్దేశించి ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. 'మీరు మురికివాడల్ని బాగు చేస్తే తాను ఎన్నికల్లో పోటీ చేయనని సవాలు విసిరారు. ఢిల్లీలోని మురికివాడల కూల్చివేతలపై కేసులను ఉప సంహరించుకోవటంతో పాటు వారికి పునరావాసం కల్పిస్తే తాను ఎన్నికల నుంచి తప్పుకుంటానని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. తన మాటలతో సామాన్యులు ఇట్టే కనెక్టు అయ్యేలా మాజీ సీఎం కేజ్రీవాల్ వ్యాఖ్యలు ఉన్నాయని చెప్పాలి. బీజేపీ అగ్రనాయకత్వంపై విరుచుకుపడిన కేజ్రీవాల్.. "మీరు మురికివాడల ప్రజలపై నమోదు చేసిన కేసుల్ని ఉపసంహరించుకోండి. దీనిపై కోర్టులో అఫిడవిట్లను దాఖలు



చేయండి. ఇళ్లు కోల్పోయిన మురికివాడ ప్రజలందరికి అదే స్థలంలో ఇళ్లు నిర్మించండి. అప్పుడు నేను ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అవసరమే ఉండదు. ఇదే నా సవాలు. మీరు స్వీకరిస్తారా?' అంటూ కమలనాథుల్ని ఇరుకున పెట్టే వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. ఒకవేళ ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే మురికివాడల్ని కూల్చేయాలని భావిస్తోందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పేదల స్థలాల్ని ఆక్రమించేందుకు బీజేపీ కుట్ర చేస్తుందన్న కేజ్రీవాల్.. "ముందు మీ ఓట్లు కావాలి. తర్వాత మీ స్థలం కావాలి. బీజేపీ నేతృత్వంలోని కేంద్రం గత ఐదేళ్లలో ఢిల్లీలోని మురికివాడ ప్రజలకు కేవలం 4700 ఫ్లాట్ల మాత్రమే నిర్మించి ఇచ్చిందన్నారు. "ఢిల్లీ మహానగరంలో నాలుగు లక్షల మందికి పైగా మురికివాడల్లో ఉన్నారు. మీరు అందరికి ఇళ్లు ఇవ్వాలంటే వారికి వెయ్యేళ్లు పడుతుంది. నేను రాజకీయాల్లోకి వచ్చింది ఏదో హోదాను అనుభవించటానికి కాదు. ప్రజల హోదాను పెంచటం కోసమే" అంటూ తన గురించి చెప్పుకొచ్చారు. మరోవైపు బీజేపీ అగ్రనాయకత్వం కేజ్రీవాల్ విమర్శల్ని తిప్పి కొడుతోంది.

దేశంలోని పేదల కోసం ప్రధాని మోడీ 3.58 కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తే.. కేజ్రీవాల్ మాత్రం పేద ప్రజల సొమ్ముతో శీష్ మహాల్ ను (అద్దాల మేడ) కట్టుకున్నారంటూ మండిపడుతున్నారు. ఇలా.. ఒకరి మీద మరొకరు పోటాపోటీగా చేసుకుంటున్న విమర్శలు ఢిల్లీ రాజకీయాల్ని మరింతగా వేడెక్కిస్తున్నాయి. మరోవైపు బీజేపీ ఎంపీ.. తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసే రమేశ్ బిధూడీని బీజేపీ ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా నిర్ణయించిందని మాజీ సీఎం కేజ్రీవాల్ పేర్కొంటున్నారు. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో రమేశ్ తాజాగా స్పందిచారు.

తాను ముఖ్యమంత్రి రేసులో లేనని స్పష్టం చేశారు. బీజేపీ పట్ల తానెంత విశ్వాసంగా ఉంటానో.. ప్రజల పట్ల అంతే విశ్వాసంతో ఉంటానని పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రి అభ్యర్థినని ప్రచారం చేస్తున్నారని.. అవేమీ నిజాలు కావన్నారు. తానిప్పటివరకు రెండుసార్లు ఎంపీగా.. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. తాను ప్రజల సేవకుడిగా పని చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు.

# ఆ ముగ్గురు తెలంగాణ మంత్రులపై వేటు..? మరొకరిపైనా?



**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు దాటింది.. ఇప్పటికీ హోం శాఖకు మంత్రి లేరు. విద్యా శాఖకు మంత్రి లేరు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు దాటింది.. ఇప్పటికీ హోం శాఖకు మంత్రి లేరు. విద్యా శాఖకు మంత్రి లేరు. ఈ రెండూ శాఖలు సీఎం రేవంత్ రెడ్డి వద్దనే కొనసాగుతున్నాయి. సహజంగా మంత్రులెవరికీ వీటిని కేటాయించలేదు కాబట్టి సీఎం వద్దనే ఉన్నాయి. అయితే, తెలంగాణలో శాసన సభ్యుల సంఖ్య 119 కాగా.. ముఖ్యమంత్రి సహా 18 మంత్రులు ఉండాలి. ప్రస్తుతం 12 మంది ఉన్నారు. అంటే క్యాబినెట్ లో మరో ఆరు ఖాళీలు ఉన్నాయి. వీటిని భర్తీ చేస్తారంటూ ఆరు నెలల నుంచి పెద్దఎత్తున ఊహాగానాలు సాగుతున్నాయి. కానీ, ముహూర్తం మాత్రం కుదరడం లేదు. వాస్తవానికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలకే ఎమ్మెల్సీ ఉప ఎన్నిక, లోక్ సభ ఎన్నికలు వచ్చాయి. ఆ కోడ్ తో కొంత కాలం పోయింది. కోడ్ ముగిసిన తర్వాత మాత్రం జరుగుతున్నదంతా ఆలస్యమే. నాలుగు జిల్లాలకు మంత్రులే లేరుదేశంలోనే కీలక నగరం, తెలంగాణ రాజధాని హైదరాబాద్ కు ఇంతవరకు మంత్రి లేరు. దీని పొరుగునే ఉండే కీలక జిల్లా రంగారెడ్డికీ మంత్రి లేరు. ఆదిలాబాద్, నిజామాబాద్ కూ మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కొరవడింది. దీన్నిబట్టే విస్తరణ ఎంత అవసరమో తెలుస్తోంది. అయితే, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ లో కాంగ్రెస్ ఒక్క సీటునూ గెలవలేదు. ఉప ఎన్నికలో మాత్రం కంటోన్మెంట్ (ఎస్సీ రిజర్వుడ్) సీటును వశం చేసుకుంది. దానం నాగేందర్ (ఖైరతాబాద్)ను కాంగ్రెస్ లో చేర్చుకున్నా ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేదు. రంగారెడ్డి జిల్లాలోనూ కాంగ్రెస్ గెలిచింది తక్కువ సీట్లే. ఈ జిల్లా నుంచి స్పీకర్ ఉన్నారు. ఆ ముగ్గురిని తప్పిస్తారా?తెలంగాణ మంత్రివర్గం విస్తరణ సంగతి అటుంచితే.. ముగ్గురు మంత్రులను తొలగిస్తారంటూ కథనాలు వస్తున్నాయి. వీరు ప్రభావశీలురైన, అనుభవం ఉన్న కీలక నాయకులు కావ డం గమనార్హం. తొలగింపు జాబితాలో ఉన్నవారిలో ఖమ్మంకు చెందిన తుమ్మల నాగేశ్వరరావు (వ్యవసాయం), నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన జూపల్లి క్రిష్ణారావు (ఎక్సైజ్), వరంగల్ జిల్లా మంత్రి కొండా సురేఖ (దేవాదాయ) ఉన్నట్లు చెబుతున్నారు. సీఎం రేవంత్ సర్వేలో వీరిపై ప్రతికూల అభిప్రాయం రావడమే దీనికి కారణం అంటున్నారు. తెలంగాణ క్యాబినెట్ లో తుమ్మల అత్యంత సీనియర్ మంత్రి. ఎన్టీఆర్ నుంచి కేసీఆర్ వరకు ముగ్గురు సీఎంల వద్ద 15 ఏళ్లకు పైగా మంత్రిగా ఉన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో కొనసాగుతున్న తుమ్మల తెలంగాణ ఏర్పాటు తదనంతర పరిణామాల్లో బీఆర్ఎస్ లోకి వచ్చారు. ఏడాదిన్నర కిందట పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ లో చేరారు. కాగా, రేవంత్ ప్రభుత్వ వ్యవసాయ పథకాల అమలుపై తుమ్మల అయిష్టతతో ఉన్నారని చెబుతున్నారు. స్వతహాగా కాంగ్రెస్ వాది అయిన జూపల్లి ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్, కిరణ్ కుమార్ రెడ్డి సీఎంలుగా ఉండా మంత్రిగా కొనసాగారు. 2010లో బీఆర్ఎస్ లో చేరారు. ఆ పార్టీ నుంచి తుమ్మలతో పాటు కాంగ్రెస్ లో చేరారు. కొండా సురేఖ వైఎస్ రెండోసారి సీఎం అయ్యాక 2009లో తొలిసారి మంత్రి పదవి చేపట్టారు. వైఎస్ దుర్మరణం అనంతరం మంత్రి పదవిని వదులుకున్నారు. 2014 తర్వాత బీఆర్ఎస్ లో చేరారు. 2018లో టికెట్ రాలేదు. దీంతో కాంగ్రెస్ లోకి తిరిగొచ్చారు. 2023లో విజయం అనంతరం మంత్రి అయ్యారు. కానీ, తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు. వైద్య శాఖ మంత్రి దామోదర- సీఎం రేవంత్ మధ్యనా సత్సంబంధాలు లేవని అంటున్నారు. దామోదర మంత్రి అయ్యాక వైద్య శాఖ పనితీరు మెరుగుపరిచే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, సీఎంతో మాత్రం సత్సంబంధాలు కొరవడ్డాయట. దామోదర లేకుండానే శనివారం ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవనం శంకుస్థాపనపై సమీక్ష నిర్వహించడం దీనినే సూచిస్తోందని చెబుతున్నారు. కాగా, మంత్రుల తొలగింపుపై సీఎం రేవంత్ ఇప్పటికే కాంగ్రెస్ హై కమాండ్ కు నివేదించారట. అటునుంచి స్పందన రావాల్సి ఉంది. ఒకవేళ సీఎం కోరిక మేరకు మంత్రులను తొలగిస్తే అది కలకలమే అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# అమ్మకానికి ఏఐ గర్ల్ ఫ్రెండ్

**న్యూఢిల్లీ:** గత కొంత కాలంగా టెక్నాలజీలో అత్యంత ఇంట్రస్టింగ్ టాపిక్ గా మారింది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనేది తెలిసిన విషయమే. గత కొంత కాలంగా టెక్నాలజీలో అత్యంత ఇంట్రస్టింగ్ టాపిక్ గా మారింది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనేది తెలిసిన విషయమే. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఏఐ అనేది ఓ అద్భుతం అనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇది మనిషికి మనిషి అవసరాన్ని తీరుస్తుందనే చర్చా జరిగింది. ఈ సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోట్ గర్ల ఫ్రెండ్ అందుబాటులోకి వచ్చింది. అవును... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో టెక్నాలజీ అద్భుతాలు ఆవిష్కృతమవుతున్నాయి. ఈ సమయంలో ఏఐ రోబోలు మానవుల భావోద్వేగాలను, భావాలను అర్థం చేసుకోగలవని చెబుతున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఏఐ యాంకర్స్, న్యూస్ ప్రజెంటర్స్ ను సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఏఐ రోబోట్ గర్ల్ ఫ్రెండ్ ఇప్పుడు మార్కెట్ లోకి వచ్చి హల్ చల్ చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా లాస్ వెగాస్ లో జరిగిన కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ షో (సీఈఎస్ - 2025) లో అమెరికన్ టెక్ కంపెనీ రియల్ బోటిక్స్ అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోట్ "అరియ" ను ప్రపంచానికి పరిచయం చేసింది. ఇది



అచ్చు మనిషిలాగానే ముఖ కవలికలను, వ్యక్తీకరణలను చూపించగలదని చెబుతున్నారు. దీనికి సంబంధించిన ఆసక్తికర విషయాలు రియల్ బోటిక్స్ సీఈఓ ఆండ్రూ కిగుయెల్ వివరించారు. ఇందులో భాగంగా... "మగవారి ఒంటరితనం సమస్య"కి ఇది ఒక పరిష్కారాన్ని అందించగలదని అన్నారు. ఈ రోబోటిక్ గర్ల్ ఫ్రెండ్ లో 17 మోటార్లు అమర్చగా.. ఇవి మెదడును కదిలించడంలోనూ, ఇతర కదలికలల్లోనూ సాయపడతాయి. ఈ క్రమంలో... దాని జుట్టు రంగు, హెయిర్ స్టైల్ మొదలైన వాటితో పాటు ముఖాన్ని మార్చవచ్చు అని అంటున్నారు. ఈ సందర్భంగా ఈ అరియా ముఖ కవళికలను చూపించే వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ క్రమంలో అరియాకు సంబంధించిన మూడు వెర్షన్స్ ని ప్రవేశపెట్టినట్లు రియల్ బోటిక్స్ తెలిపింది. ఈ సందర్భంగా వాటి ధరల వివరాలు వెల్లడించింది. ఇందులో భాగంగా... ఆ మూడు వెర్షన్స్ లో మొదటి దానిలో మెడపైన భాగం మాత్రమే అందుబాటులో ఉండగా.. దీని ధర 10,000 డాలర్లు (సుమారు రూ.8.60 లక్షలు) ఉంటుంది.

# టీటీడీ చైర్మన్‌తో నాకు విభేదాలు లేవు.. అవన్నీ వట్టి పుకార్లే.. క్లారిటీ ఇచ్చిన ఈవో శ్యామలరావు

**తిరుమల:** పాలకమండలి, అధికారుల మధ్య సమన్వయ లోపంతో తొక్కిసలాట జరిగిందనడం అవాస్తవమని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటనపై విచారణ జరుగుతుందని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుమలలో సోమవారం బీఆర్ నాయుడు మీడియాతో ఈవో శ్యామలరావు మాట్లాడుతూ.. గత ఆరు నెలల్లో అనేక మార్పులు చేశామని తెలిపారు. కానీ సామాజిక మాధ్యమాల్లో తిరుమలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. టీటీడీలో విభేదాలు ఉన్నాయనడం సరికాదని అన్నారు. తాను టీటీడీ చైర్మన్‌తో విభేదించారని వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలని పేర్కొన్నారు.



అందరి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. మరోవైపు టీటీడీ పాలక మండలికి, అధికారులకు మధ్య విభేదాలు ఉన్నట్లు వస్తున్న వార్తలను బీఆర్ నాయుడు తీవ్రంగా ఖండించారు. అందరూ సమన్వయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆ సంఘటన మినహా మిగతా అన్ని ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఉన్నాయని చెప్పారు. భక్తులు ప్రశాంతంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటున్నారని తెలిపారు. టీటీడీపై కొన్ని ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని అన్నారు. తిరుమల అనేది కోట్లాది మంది హిందువుల మనోభావాలకు సంబంధించిన విషయమని తెలిపారు. వార్త ప్రచురణ, ప్రసారం చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని కోరారు. చేతిలో మీడియా ఉందని ఇష్టానుసారం అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పాలనపై గ్రామాల్లో చర్చ పెట్టండి

- రైతులకు డమ్మీ చెక్కు ఇచ్చిన రేవంత్ రెడ్డి
- కూలీలను మోసగించడం దుర్మార్గం
- రైతులందరూ కలిస్తే ప్రభుత్వ మెడలు వంచుదాం
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంటే రైతుల కడుపు కొట్టడమేనా?
- ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు సిద్ధం
- ఎక్కడికి రమ్మంటారో భట్టి చెప్పాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు
- సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం





**సంగారెడ్డి :** సంక్రాంతికి ఊరెళ్ళిన వారందరూ కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వమని, రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ అడుగడుగునా రైతులను దగా చేస్తోందన్నారు. సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మాటలు కోటలు దాటుతున్నాయి కానీ ప్రభుత్వ చేతలు మాత్రం గడప దాటడం లేదన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో రైతు విజయోత్సవాలలో రూ.2,750 కోట్లు రుణమాఫీ కోసం ముఖ్యమంత్రి విడుదల చేశారని, రెండు నెలల కిందట రైతు రుణమాఫీ కోసం ఇచ్చిన చెక్కు ఇప్పటివరకు ఇంకా సంగారెడ్డి రైతులకు చేరలేదన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన చెక్కుకే దిక్కు లేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. నవంబర్ 30న ముఖ్యమంత్రి చెక్కిస్తే ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు ముఖ్యమంత్రి అయినంక కూడా డమ్మీ చెక్కులు ఇస్తున్నారా అని రేవంత్ రెడ్డి ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రైతులను ప్రజలను మోసం చేయడమే మీ లక్ష్యమా అని నిలదీశారు.రూ. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న వారు అప్పులు తెచ్చి కడితే కూడా ఇప్పటికీ రుణమాఫీ కాలేదు. బోనస్ బోగస్‌గా మారింది. కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తానని దగా చేశారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పంటల బీమా విషయంలో కూడా రైతులను దగా చేశారని, కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని మోసం చేశారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట ఉపాధి హామీ కూలీలను కూడా దగా చేస్తున్నారన్నారు. అడుగడుగునా రైతులను మోసం చేస్తూ రైతు వ్యతిరేక ప్రభుత్వమని వారు చెప్పకనే చెప్తున్నారని, ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం అని స్పష్టమవుతోందన్నారు. ఎన్నికలప్పుడు అరచేతిలో వైకుంఠం చూపి.. ఎన్నికలయ్యాక మొడి చేయి చూపిస్తున్నారని విమర్శించారు.రైతుల కష్టాలు తెలుసుకుని వారికి భరోసా ఇవ్వండి.. కాంగ్రెస్ మీద పోరాటానికి సన్నద్ధం కావాలి. ప్రభుత్వం మెడలు వంచి ఈ పథకాలను అమలు చేసేలా పోరాటం చేయాలని హరీశ్‌రావు పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు.ఎకరం కంటే తక్కువ భూమి ఉన్న రైతులు 24 లక్షల 57 వేల మంది రైతులు ఉన్నారు. ఇందులో దళితులు, గిరిజనులు, బీసీలు ఉన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంటే దళిత గిరిజన రైతులకు శఠగోపం పెట్టడమేనా..? వాళ్ల నోరు నొక్కడమేనా..? అని ప్రశ్నించారు. ఉపాధి హామీలో మట్టి పనికి వెళ్లే కూలీకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయండని విజ్ఞప్తి చేశారు. ఎకరం లోపు భూములు ఉన్నవారందరిని వ్యవసాయ కూలీలుగా గుర్తించి ఈ పథకం కింద లబ్ది చేకూర్చాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంటేదళిత గిరిజన బీసీ రైతుల కడుపు కొట్టడమేనా అని అడిగారు. రకరకాల కారణాలతో ఎన్నికల హామీల్లో 90శాతం కోతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, మెడ మీద తలకాయ ఉన్నవాళ్లు చేసే పనా ఇది అని అన్నారు. పథకం అమలు చేసే సత్తా లేనప్పుడు తప్పు చేశామని ఒప్పుకోవాలన్నారు. ఉపముఖ్య మంత్రి భట్టివిక్రమార్క గోబెల్స్‌ను మించిపోతున్నారని, అప్పుల విషయంలో అబద్ధాలు మాట్లాడారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పు కేవలం నాలుగు లక్షల 17వేల కోట్లు మాత్రమే అని అన్నారు. "నాగర్ కర్నూల్ లో భట్టి విక్రమార్క మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క ప్రాజెక్టు నిర్మాణం కాలేదని, ఒక ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు అని అబద్ధాలు మాట్లాడాడు" అని, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లాలో 4వేల కోట్లు ఖర్చు పెట్టి ఆరు లక్షల 50 వేల ఎకరాలకు నీళ్లు అందించామన్నారు.చెక్ డ్యాములు, చెరువులు బాగు చేసి నెట్టెంపాడు, బీమా కోయిల్ సాగర్ ప్రాజెక్టులు పూర్తిచేసి ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామన్నారు. భట్టి వ్యాఖ్యలపై తాను బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. "ఎక్కడికి రమ్మం టారో చెప్పండి. మధిరకు రమ్మంటారా,సెక్రటేరియట్ కి రమ్మం టారా? మీ ప్రగతి భవన్ కి రమ్మంటారా? ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు, ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు కదా లెక్కలతో సహా నేను వస్తా మీరు సిద్ధమా" అంటూ హరీశ్ రావు సవాల్ విసిరారు.

# ప్రజల జీవితాల్లో కాంతులు విరసిల్లాలి

- మాజీ మంత్రి హరీశ్ రావు
- జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



**సిద్దిపేట :** సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అని భగవంతున్నీ కోరుకున్నట్టు మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని, ప్రజలందరు సుఖసంతోషాలతో సుబిక్షంగా ఉండాలని, పసిడి పంటలతో పరిడ విల్లాలన్నారు. కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలని, ఈ ప్రజలందరికి శుభం చేకూరాలని, ఈ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు. సంక్రాంతి సందర్భంగా ఎగరవేసే పతంగుల పట్ల చిన్నారుల పై తల్లి తండ్రులు ద్రుష్టి పెట్టాలని, తగు జాగ్రత్తలు తీసువాలని హరీశ్ రావు సూచించారు.

# ఘనంగా మెల్విన్ జోన్స్ జయంతి





- సిద్దిపేటలో మెల్విన్ జోన్స్ జయంతి
- మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ

**సిద్దిపేట :** ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఫౌండర్ డాక్టర్ మెల్విన్ జోన్స్ జయంతిని సిద్దిపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నర్సా పూర్ ఎక్స్ రోడ్ లోని మెల్విన్ జోన్స్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు 8 మందికి చీరలు, డ్రెస్సులను పంపిణీ చేశారు. నిరుపేద దివ్యాంగురాలుకు లయన్ గంప రమేష్ ఆర్థిక సహకారంతో పట్టుచీర, నిత్యావసర సరుకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జోజి, కార్యదర్శి వైవి సురేశ్ కుమార్, కోశాధికారి నరసింహ రెడ్డి, పూర్వ రీజియన్ చైర్ పర్సన్ వినోద్ మోదాని, లయన్స్ క్లబ్ ప్రతినిధులు జేజే నాథ్, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పండుగ జాగ్రత్తలు పాటించాలి

- దుబ్బాక ఎస్సై గంగరాజు
- లచ్చపేటలో ముగ్గుల పోటీ కార్యక్రమం
- విజేతలకు బహుమతుల ప్రదానం



**దుబ్బాక, జనవరి 13**

సంక్రాంతి సంబరాల సమయంలో కూడా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని దుబ్బాక ఎస్సై వి. గంగరాజు అన్నారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా పురస్కరించుకొని సోమవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేటలో మండల పరిషత్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 50 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. కార్యక్రమానికి దుబ్బాక ఎస్సై వి గంగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని, విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ముగ్గులు వేసే ఆసక్తి ఎక్కువగా ఉంటుందని అన్నారు. ముగ్గులు వేసే మహిళలు తమ చిన్నారులకు కూడా మొక్కులు వేయడం నేర్పించి వారిలోనే కళాత్మకతను కూడా గుర్తించాలన్నారు. పండుగ వేడుకలను ఉత్సాహంగా జరుపుకునే సందర్భంలో ఏ రకమైన ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పండుగలకు వచ్చే సెలవుల్లో యువకులు, చిన్నారులు సరదా కోసం పతంగులు ఎగరవేయడం, ఈత కోసం పరిసరాల్లోనే చెరువులు, జలాశయాలకు వెళ్లడం చేస్తుంటారన్నారు. ఈత కొట్టే సందర్భాల్లోనూ, పతంగులు ఎగరవేసేందుకు ప్రమాదకర మాంజాలు వాడటం, రక్షణ లేని భవనాలు ఎక్కి కరెంట్ తీగలను తాకడం, భవనాలపై నుంచి ప్రమాదవశాత్తు కింద పడటం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. పతంగులు ఎగరవేసుకుంటూ రోడ్లపై చూసుకోకుండా రోడ్డు ప్రమాదాలకు గురవడం వంటి సంఘటనలు రోజు జరుగుతున్నాయన్నారు. ఈ పరిస్థితులను గుర్తించి ప్రతి కుటుంబం తమ పండుగ సరదాకు సంబంధించిన పనులు చేసుకుంటూనే జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ సూచించారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు రెండు కన్సోలేషన్ ప్రైజులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఇంగు శోభ, మదన్ మోహన్, ప్రొబేషనరీ ఎస్సై కీర్తి రాజు, లెక్చరర్ సంతోష, మహిళా వ్యాపారి జ్యోతి, పూస సత్యం, అన్వర్, యువకులు బత్తిని సతీష్, శివ, దీపక్, వసీం, వహీద్, మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటించాలి

- మద్యం సేవించి వాహనాలు నడపొద్దు
- చేర్యాల సీఐ శ్రీను
- చేర్యాలలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు



**చేర్యాల, జనవరి 13**

ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని చేర్యాల సీఐ శ్రీను అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాహనాదారులతో కలిసి పోలీస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ నిరేశ్ తో కలిసి సీఐ శ్రీను మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని సూచించారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని తెలిపారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తి స్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

# శారీరక వికాసానికి క్రీడలు దోహదం

- మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి - నర్మెటలో క్రికెట్ టోర్నమెంట్
- 106 పరుగుల తేడాతో నర్మెట టీమ్ కు విజయాన్ని అందించిన ముస్మిర్ వర్షిత్ గౌడ్



**నంగునూరు, జనవరి 13**

శారీరక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో "నర్మెట్ట స్పోర్ట్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా రాజగోపాలపేట ఎస్ఐ అసీఫ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. నర్మెట్ట టీం తరపున ఆడిన ముస్మీర్ వర్షిత్ కుమార్ గౌడ్ 106 పరుగులు చేయగా, దమ్మక్క పల్లి అద్వైత్ గౌడ్ 46 పరుగులతో నర్మెట్ట గెలుపులో కీలక పాత్ర పోషించారు. వారిని మాజీ ఎంపీపీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొమ్మూరి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నార్లపురం శ్రీనివాస్, మొత్తకని కనకయ్య, పుప్పాల నారాయణ, నార్లపురం రామ్ మోహన్, నర్మెట్ట స్పోర్ట్స్అసోసియేషన్ సభ్యులు గండమల యాదగిరి, మోతకని శేఖర్, రాయిలి కుమార్, గంధమల స్వామి, కత్తి బాల కృష్ణ, ఎండీ జావేద్, అప్పాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సంక్రాంతి నింపాలి కాంతి

**జోగులాంబ గద్వాల, అలంపూర్ : జనవరి 13**
ఇళ్ల లోగిళ్ళలో రంగవల్లులు.. గొబ్బిల్లు.. నోరూరించే పిండి వంటలు.. గాలిపటాలు వెరసి సంక్రాంత్రి. వేడుకలు.. ఇది సంబురాల పండుగ. హరిదాసు కీర్తనలు.. గంగిరెద్దుల ఆటలతో మూడు రోజులపాటు సాగే ఈ పండుగ.. చిన్న పెద్ద తేడా లేకుండా సందడి చేస్తున్నారు. అందరికీ ఇష్టమైన పండుగ ఇది. ప్రతి ఇంటి ముంగిట ముగ్గులు స్వాగతం పలుకుతున్నాయి. చేతి కందిన పంటలతో పెద్దలు. ముగ్గులతో యువతులు. గృహిణిలు పిండి వంటలతో.. పిల్లలు యువకులు పతంగులతో సందేసందడి.. భోగి ముగిసిన ముగుస్తున్న వేళ.. వచ్చింది మకర సంక్రాంతిఅలంపూర్ నియోజకవర్గంలోని మండల గ్రామాల్లో మూడు రోజులపాటు నిర్వహించే సంక్రాంతి వేడుకలతో కలకలలాడుతున్నాయి. సోమవారం ఇంటి ముందు రంగవల్లు వేసి భోగభాగ్యాల భోగి పండుగను వేడుకగా జరుపుకోవాలని మంగళవారం అసలైన మకర సంక్రాంతి పండుగకు అంతా సిద్ధమయ్యారు. మూడు రోజుల పండుగ కావడంతో సెలవులు ఉంటాయి. దూరప్రాంతాలలో ఉద్యోగాలు చేసుకుంటున్నా వారంతా స్వగ్రామాలకు చేరుకొని కుటుంబ సభ్యులతో గడుపుతారు. అందుకే అందరిని కలిపే ఈ పండు కంటే అందరికీ ఇష్టమే. ఈ పండుగ భారతీయ సంప్రదాయాన్ని చాటి చెబుతూ శాస్త్రీయత ఉందని నిరూపిస్తుంది. పండుగలో ఆధ్యాత్మికం.. వైజ్ఞానికత. ఆరోగ్యం దాగి ఉన్నాయని సంక్రాంతి పండుగ గొప్పతనం గురించి పెద్దలు చెప్పే మాటలు ఇవి.



సంక్రాంతి ముగ్గుల శాస్త్రీయత సంక్రాంతి పండుగ రోజు ఏ ఇంటిని చూసిన ముగ్గులతో నిండిపోతుంది. కళాత్మక ముగ్గులతో వీధులన్నీ శోభ వర్ణితం అవుతాయి. శుద్ధ పాడ్యమినాడు సూర్యాస్తమయం తరువాత మొదటగా ఆకాశంలో మృగశిర నక్షత్రం కనిపిస్తుంది. ఈ నక్షత్రంతో ఇది మృగశిర మాసం అయ్యింది. ఈ మాసంలో చలి తీవ్రతతో సూక్ష్మజీవులు క్రిములు ఎక్కువగా ప్రభలుతాయి. గోమూత్రానికి గోమాయానికి ఈ సూక్ష్మజీవులను సంహరించే శక్తి ఉంటుంది. గోమూత్రం చల్లేచోట తేళ్లు జర్రెలు వంటివి రావు. అందుకే సంక్రాంతి రోజున ఇంటిముందు చల్లే గోమాయ (ఆవు పేడ) ముగ్గులపై ఉంచే గొబ్బెమ్మలతో ఆ కుటుంబానికి మేలు జరుగుతుంది. ముగ్గులు వేసేందుకు వాడే ముగ్గ సున్నపురాయి నుంచి తయారు చేస్తారు. ఈ సున్నపురాయిలో కాల్షియం కార్బోనేట్ రసాయనం ఉంటుంది. ఇది వేడిని కలగజేస్తుంది. నీటితో కల్లాపి చల్లి ముగ్గ వేయడం వల్ల ఆ లోగిలిలో వేడి ఉత్పన్నమై బ్యాక్టీరియా సిలింద్రాలు నాశనం అవుతాయని వైద్యశాస్త్రం చెబుతున్న మాట. అలాగే బొగ్గ పై వేసే పసుపు కుంకుమతో కూడా సూక్ష్మక్రిములు నశిస్తాయని మన పూర్వీకుల నుంచి కులు వేయడాన్ని ఆచారించడం జరుగుతుంది. వంట.. ఆరోగ్య మట పిజ్జా. భార్గర్. కేకు. గోబి. నూడిల్స్ వంటి పదార్థాలు సాంస్కృతి వంటలతో అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. అయితే సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంట్లో మహిళలు చేసే వివిధ రకాల పిండి వంటలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అరిసెలు. గారెలు. చేగోడీలు. నువ్వులు. సద్దలతో చేసిన రొట్టెలు కరకరలాడే అప్పడాలను అధికంగా తయారు చేసుకుంటారు. సాధారణ భోజనంతోపాటుగా వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి అధిక కాలరీల శక్తి అందటమే కాక కావాల్సిన ప్రోటీన్లు అందుతాయని వైద్యులు చెబుతున్నారు. బెల్లం నువ్వులతో చేసిన పిండి వంటలతో రక్తావృద్ధి పెరుగుతుంది. నానబెట్టిన బియ్యపు పిండి సద్దలతో కూడిన వంటల వలన మంచి ఆరోగ్య పోషకాలు అందుతాయి. అందుకే ప్రతి ఒక్కరూ ఇష్టంగా తింటారు. మొత్తంగా సంక్రాంతి పండుగ ప్రతి ఇంటి లోగిలి పండుగ.

# రెండు తరాల క్రికెటర్ల మధ్య పోలిక సాధ్యం కాదు.. : మాజీ కెప్టెన్ కపిల్ దేవ్

**న్యూఢిల్లీ :** టీమిండియా రెండు తరాల క్రికెటర్లను పోల్చి చూడలేమని మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ అన్నారు. ఇంగ్లాండ్‌తో జరుగనున్న ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌లో యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్‌ను పక్కన పెట్టిన విషయం తెలిసిందే. దీనిపై సైతం స్పందించేందుకు నిరాకరించారు. 1991-92లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కపిల్ దాదాపు 300 ఓవర్లు బౌలింగ్ చేశాడు. టెస్ట్ ఫార్మాట్‌లో 400 వికెట్లు తీసిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించారు. భారత స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వెన్ను నొప్పి కారణంగా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన టెస్టు సెకండ్ ఇన్నింగ్‌లో బౌలింగ్ చేయలేకపోయాడు. ఈ సిరీస్‌లో బుమ్రా 150 ఓవర్లకుపైగా 32 వికెట్లు పడగొట్టాడు. రెండు తరాల మధ్య పోలిక ఉండకూడదని.. దాంతో అవసరం లేదన్నారు. ప్రస్తుత కాలంలో ఆటగాళ్లు రోజునే 300 పరుగులు చేస్తున్నారని.. ఇది తమకాలంలో జరుగలేదని.. దాంతో రెండు తరాల ఆటగాళ్ల



మధ్య పోలిక సాధ్యం కాదన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో పేలవ ఫామ్‌తో విమర్శల పాలవుతున్న కెప్టెన్ రోహిత్, విరాట్ కోహ్లీ భవితవ్యంపై ఊహాగానాలున్నాయి.ఇద్దరూ సీనియర్లని.. వారి భవిష్యత్‌ను వారే నిర్ణయించుకోగలరని మాజీ కెప్టెన్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో తొమ్మిది ఇన్నింగ్స్‌లో కోహ్లీ 190 పరుగులు చేయగలిగాడు. ఆఫ్ స్టంప్ ఆవల బంతిని వెంటాడుతూ పదేపదే క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. కెప్టెన్ రోహిత్ గణాంకాలు మరింత ఆందోళనకరంగా ఉన్నాయి. మూడు మ్యాచుల్లో ఐదు ఇన్నింగ్స్‌లో కేవలం 31 పరుగులు చేశాడు. దాంతో ఐదో టెస్టుకు దూరమయ్యాడు. రోహిత్ స్థానంలో కెప్టెన్‌గా ఎవరు రేసులో ఉంటారన్న ప్రశ్నకు సమాధానాలిచ్చారు. ఇందులో ఎలాంటి వివాదాలు ఉండకూడదని.. కెప్టెన్ ఎవరూ అయినా పూర్తి సమయం తీసుకోవాలన్నారు. ఇంగ్లాండ్‌తో జరుగనున్న టీ20 సిరీస్‌లో యశస్వి, పంత్ వంటి డాషింగ్ బ్యాట్స్‌మెన్‌లకు చోటు కల్పించకపోవడంపై స్పందిస్తూ.. మరొకరి నిర్ణయంపై తాను ఏమీ చెప్పదలచుకోలేదన్నారు. సెలెక్టర్లు కొంత ఆలోచించిన తర్వాతే జట్టును ఎంపిక చేశారని.. తాను ఏదైనా చెబితే వారిని విమర్శించడమే అవుతుందని.. తాను ఎవరినీ విమర్శించాలనుకోవడం లేదని మాజీ కెప్టెన్ చెప్పుకొచ్చారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు



**హైదరాబాద్ :** హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఓ టీవీ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చి వెళ్తుండగా ఆయన్ను కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసి కరీంనగర్‌కు తరలించారు.కరీంనగర్‌లో ఆదివారం జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను నిలదీశారు. ఈ క్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌తో వాగ్వాదం జరిగింది. ఈ ఘటన నేపథ్యంలో పాడి కౌశిక్ రెడ్డిపై కరీంనగర్ పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యే సంజయ్‌పై దురుసుగా ప్రవర్తించారని ఆయన పీఏ ఫిర్యాదు చేయడంతోపాటు సమావేశంలో గందరగోళం, పక్కదారి పట్టించారని ఆర్టీవో ఫిర్యాదు చేశారు. దీంతో కరీంనగర్‌లోని ఒకటో పట్టణ పోలీసులు వివిధ సెక్షన్ల కింద మూడు కేసులు నమోదుచేశారు. ఈ కేసుల నేపథ్యంలోనే పాడి కౌశిక్ రెడ్డిని ఇవాళ జూబ్లీహిల్స్‌లో అరెస్టు చేశారు.అసలేం జరిగిందంటే..ఆదివారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం వాడివేడిగా జరిగింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో జగిత్యాల ఎమ్మెల్యేను కౌశిక్‌రెడ్డి పలు ప్రశ్నలతో నిలదీశారు. 'నువ్వు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన స్వార్థపరుడివి. నీకు ఇక్కడ మాట్లాడే అర్హత లేదు. ఏ పార్టీ నుంచి మాట్లాడుతున్నవో చెప్పాలి? అని ప్రశ్నించారు. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఒకరినొకరు నెట్టుకుంటూ దూషించుకున్నారు. ఆదివారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం వాడివేడిగా జరిగింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో జగిత్యాల ఎమ్మెల్యేను కౌశిక్‌రెడ్డి పలు ప్రశ్నలతో నిలదీశారు. 'నువ్వు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన స్వార్థపరుడివి. నీకు ఇక్కడ మాట్లాడే అర్హత లేదు. ఏ పార్టీ నుంచి మాట్లాడుతున్నవో చెప్పాలి? అని ప్రశ్నించారు. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఒకరినొకరు నెట్టుకుంటూ దూషించుకున్నారు.

# సీనియర్ జర్నలిస్టు అనిల్‌కుమార్ హఠాన్మరణం.. సంతాపం తెలిపిన సీఎం

**హైదరాబాద్ :**సీనియర్ జర్నలిస్టు అనిల్‌కుమార్ (55) హఠాన్మరణం చెందారు. కర్ణాటకలోని గోకర్ణ శ్రీ మురుదేశ్వర ఆలయంలో దర్శనం ముగించుకుని ఆదివారం రాత్రి హైదరాబాద్‌కు తిరిగొస్తుండగా ఛాతీలో నొప్పితో కుప్పకూలాడు. దీంతో ఆయన కుటుంబసభ్యులు హుటాహుటిన భత్కల్‌లోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ అనిల్‌కుమార్ తుదిశ్వాస విడిచారు.సీనియర్ జర్నలిస్టు అనిల్‌కుమార్ అనేక ప్రసిద్ధ దినపత్రికల్లో జర్నలిస్టుగా సుదీర్ఘంగా సేవలందిచారు. 1994లో 'న్యూస్ టైమ్' రిపోర్టర్‌గా కెరీర్ ఆరంభించిన ఆయన.. టీఎన్ఐ చెన్నై, ఏపీ టైమ్స్, డైలీ హిందీ మిలాప్ వంటి ప్రముఖ దినపత్రికల్లో పనిచేశారు. స్వతంత్ర వార్తలో బ్యూరో ఇన్‌చార్జిగా 12 ఏళ్లపాటు సేవలందించారు. ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లో ఆరేళ్లు పనిచేశారు. అనంతరం 2022లో తెలంగాణ టుడే దినపత్రికలో చేరారు. హైదరాబాద్‌లోని సఫిల్‌గూడలో అనిల్‌కుమార్ నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య ఆషా, ఇద్దరు పిల్లలు రష్మి, రాహుల్ ఉన్నారు.సీఎం దిగ్భ్రాంతి సీనియర్ జర్నలిస్టు అనిల్‌కుమార్ ఆకస్మిక మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జర్నలిస్టుగా అనిల్ కుమార్




పత్రికారంగానికి చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు.మాజీ మంత్రి హరీశ్ రావు సంతాపం సీనియర్ జర్నలిస్టు అనిల్ కుమార్ ఆకస్మిక మృతి పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి ధైర్యం చెప్పారు.

## నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు..



**నిజామాబాద్ :** ఏండ్ల తరబడి నిజామాబాద్ జిల్లా వాసులు కంటున్న కల సాకారమైంది. నిజామా బాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్రమోదీ సారథ్యం లోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో తెలంగాణ వాసులకు ప్రధాని మోదీ సంక్రాంతి కానుక ఇచ్చినట్లయింది. జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా గంగారెడ్డి నియమితులయ్యారు. మంగళవారం జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం జరుగనున్నది. కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ .. వర్చువల్‌గా జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని 2014లో తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి బీఆర్ ఎస్ డిమాండ్ చేస్తున్నది. పలు దఫాలు బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్.. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

# జపాన్‌లో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు జారీ



**జపాన్:**జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. నైరుతి జపాన్‌లోని క్యూషు ప్రాంతంలో రిక్టర్ స్కేల్‌పై 6.9 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. ఈ క్రమంలో జపాన్ వాతావరణ సంస్థ సునామీ హెచ్చరికలు జారీ చేసింది. మియాజాకి ప్రిఫెక్చర్‌లో స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 9.26 గంటలకు భూకంపం సంభవించినట్లుగా జపాన్ వాతావరణ సంస్థ పేర్కొంది. భూకంపంతో ప్రాణ, ఆస్తినష్టం జరిగినట్లుగా సమాచారం అందలేదు. భూమికి 37 కిలోమీట్ల లోతులో భూకంప కేంద్రం గురించినట్లు యూరోపియన్ మెడిటరేనియన్ భూకంప కేంద్రం పేర్కొంది. వాస్తవానికి పసిఫిక్ బేసిన్‌లో తరుచూగా భూకంపాలు వస్తుంటాయి.గతేడాది ఆగస్టు 8న వరుస భూకంపాలు జపాన్‌ను వణికించాయి 6.9, 7.1 తీవ్రతతో వరుస భూకంపాలు వచ్చాయి. క్యూషు, షికోకులో భూకంపాలు వచ్చాయి. గతేడాది జనవరి ఒకటిన సుజు, వాజిమా పరిసర ప్రాంతాల్లో 7.6 తీవ్రతతో భారీ భూకంపం రాగా.. దాదాపు 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. జపాన్ పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌లో ఉంటుంది. ఇక్కడ భూకంపాలు సర్వసాధారణమే అయినా.. అప్పుడప్పుడు భారీ భూకంపాలు వస్తుంటాయి. ఈ ఏడాది జనవరి 7న టిబెట్‌లో వరుస భూకంపాలు వచ్చాయి. దాదాపు 126 వరకు ప్రాణాలు కోల్పోగా.. చాలా ఇండ్లు నేలమట్టమయ్యాయి. 300 మందికిపైగా గాయపడ్డారు. టిబెట్‌లోని టింగ్రి కౌంటీలో వచ్చిన భూకంపంతో భారత్, నేపాల్, భూటాన్‌లోనూ ప్రకంపనలు రికార్డయ్యాయి.

## నాలుగు రోజుల్లో రూ.24.69 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద హుష్‌కాకి..!



**ముంబయి :**దేశీయ స్టాక్ మార్కెట్లు నాలుగు రోజులుగా 'బేర్'మంటున్నాయి. నాలుగు సెషన్లలో ఇన్వెస్టర్లు రూ.24.69 లక్షల కోట్ల సంపద కోల్పోయారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, నిరంతరం విదేశీ నిధుల ఉపసంహరణతోపాటు ఉద్యోగాల కల్పన మెరుగుదలతో యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గింపు అవకాశాలు సన్నగిల్లాయి. మరోవైపు, ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ గత రెండేండ్లలో తొలిసారి జీవిత కాల కనిష్టానికి పతనమైంది.ఫలితంగా ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ బలహీన పడింది. దీంతో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ గత శుక్రవారం.. 1048.90 పాయింట్ల నష్టంతో 76,330.01 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.24,69,243.3కోట్లు కోల్పోయి రూ.4,17,05,906.74 కోట్ల వద్ద నిలిచింది. అంతే కాదు శుక్రవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 4.82 లక్షల కోట్ల డాలర్ల దిగువకు పతనమైంది. సోమవారం ఇన్వెస్టర్లు రూ.12.61 లక్షల కోట్లు కోల్పోయారు.సెగెటివ్ సెంటిమెంట్ నేపథ్యంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఈ నెలలో రూ.20 వేల కోట్ల విలువ గల పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. రష్యా ముడి చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ 1.43 శాతం పుంజుకుని 80.90 డాలర్ల వద్ద ట్రేడయింది. బీఎస్ఈలో 3562 షేర్లు నష్టపోగా, 555 స్టాక్స్ లాభ పడ్డాయి. మరో 131 స్టాక్స్ యథాతథంగా కొనసాగాయి.

## కొనుగోలుదారులకు 'పసిడి' షాక్..! హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..?

**హైదరాబాద్ :**పసిడి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇస్తున్నాయి. వరుసగా ఐదో సెషన్‌లో ధరలు పెరిగాయి. సోమవారం మార్కెట్‌లో 24 క్యారెట్స్ గోల్డ్ రూ.100 పెరిగి.. తులానికి రూ.80,660కి చేరింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో బంగారం ధర రూ.1,660 వరకు వరకు పెరిగింది. ముడి చమురు ధరల పెరుగుదల నేపథ్యంలో రూపాయి బలహీనపడింది. దాంతో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రష్యాపై విధించి కొత్త ఆంక్షల కారణంగా ముడి చమురు ధరలు పెరిగాయి. దాంతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరోసారి పెరిగాయి. అలాగే, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో చాలామంది మంది బంగారంపై పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారు.దీనికి తోడు



వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తుండడంతో బంగారం ధర విపరీతంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.73,550కి చేరింది. 24 క్యారెట్ల పసిడి రూ.80,220 మార్క్‌ని దాటింది. చెన్నైలో 22 క్యారెట్స్ పసిడి రూ.73,400 ఉండగా.. 24 క్యారెట్స్ బంగారం రూ.80,070కి చేరింది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం రూ.73,400 ఉండగా.. 24 క్యారెట్ల స్వర్ణం రూ.80,070కి పెరిగింది. ఇక వెండి ధర సైతం భారీగా పెరిగింది.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి పాటుపడాలి



**గ్రామాల్లో అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందాం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**వరంగల్: జనవరి 13** గ్రామాల్లో పాడి పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో శాంతి సేన రైతు పర్వస్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువుల అందాల పోటీల కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గేదెలను,పాడి ఆవులను, అనేక జాతులకు చెందిన పశువులను కుక్కలను,కోళ్లను పరిశీలించారు,అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పాడి పరిశ్రమ కూరగాయల పెంపకం అంతరించిపోతుందని గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి కోసం పాడి పరిశ్రమ,కోళ్ల పెంపకం చేపల పెంపకం వంటి ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని,చేలలో చిలకల్లో కూరగాయల మొక్కలను పెంచుకొని కుటుంబాలకు కొంత సహకారంగా ఉండాలని ప్రతి వస్తువు కొనుక్కునే విధంగా కాకుండా పాలు గుడ్లు కూరగాయలు కోళ్లు,వంటి వాటిని ఇళ్లలోనే సమకూర్చుకోవడం ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం పడదని సూచించారు అంతరించిపోతున్న సంస్కృతిని శాంతి సేన రైతు పరపతి సంఘం వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకం అని సుదించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అగ్రికల్చర్ ఏ డి ఏ,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చిత్రపటానికి గ్రామస్థుల పాలాభిషేకం



**కొమురం భీమాసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 13,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పెట్ మండలంలోని ఎర్రగుంట గ్రామానికి తాజా మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప చొరవతో నూతన బిటి రోడ్డు మరియు బ్రిడ్జి మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా అప్పుడే పని మెదలు పెట్టిన ఎలక్షన్ కోడు రావడంతో అధికారులు పనులు నిలిపి వేయడం జరిగింది. ఎలక్షన్ పూర్తి అయిన వెంటనే పనులు మెదలు పెట్టి రోడ్డు పనులు పూర్తి చేయడంతో వారి ఎన్నో సంవత్సరాల కళను సహకారం చేసిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప గారి చిత్రపటానికి ఎర్రగుంట గ్రామస్థులు పాలాబిషేకం చేసి స్వీట్లు పంచుకోని ఆనందం వ్యక్తిం చేస్తు కోనేరు కొనప్ప కు రుణపడి ఉంటాము అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎర్రగుంట గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ నిఘా నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన రామగుండం ఏసిపి రమేష్



**గోదావరిఖని : జనవరి 13 :** సంవత్సర క్యాలెండర్ ని రామగుండం ఏసీపీ ఎమ్.రమేష్ చేతులమీదుగా సోమవారం ఆవిష్కరించడం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ నిఘా జిల్లా అధ్యక్షులు ఉప్పల కిరణ్ కుమార్,రామగుండం మండల అధ్యక్షులు కుక్కట్ల శ్రీనివాస్,
వైస్ ప్రెసిడెంట్ సిద్ధమల్ల సాగర్,మండల సెక్రెటరీ ఎర్రవేణి మనోజ్,మండల ఆర్గనైజర్ గోలేటి గిరీష్,మండల యూత్ కన్వీనర్ దబ్బేట కిరణ్, కామ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ నిఘా నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్



**రామగుండం : జనవరి 13,**
:ఆర్టిఐ నిఘా నూతన సంవత్సర క్యాలెండర్ ని సోమవారం ఆవిష్కరించిన రామగుండం ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పత్రికలు ఛానళ్లు ప్రజల సమస్యల పరిష్కారానికి పనిచేయాలని, వ్యక్తిగత ప్రయోజనాలు కాకుండా సమాజసేస్ కోసం ఉపయోగపడాలని ఈ సందర్భంగా వారున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ నిఘా జిల్లా అధ్యక్షులు ఉప్పల కిరణ్ కుమార్, రామగుండం మండల అధ్యక్షులు కుక్కట్ల శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ సిద్ధమల్ల సాగర్ మండల సెక్రెటరీ ఎర్రవేణి మనోజ్,మండల ఆర్గనైజర్ గోలేటి గిరీష్ మండల యూత్ కన్వీనర్ దబ్బేట కిరణ్, కామ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి



**అనంతగిరి:జనవరి 13 :** అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని,రైతులు పాడి పంటలతో తులతూగి,ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధిం చాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభా వం,స ంతోషం,శ్రేయస్సు తీసుకురావాలని తెలిపారు .ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు,స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని,సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు.

## రైతు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలి

# డి.జానకిరామ్






**గార్ల :జనవరి 13,**
:గార్ల మండల కేంద్రంలోనికృషి రీప్స్ ఫౌండేషన్ కార్యాలయంలో వ్యవసాయంలో యువత పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి రీప్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ధరావత్ జానకిరామ్ మాట్లాడుతూ వ్యవసాయం చేసే విధానంలో మార్పు, సమస్యలకు పరిష్కారాలు, వ్యవసాయ రంగంలో అధిక ఆధాయాన్ని సాధించడంలో యువత శాస్త్ర సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాన్ని పొంది యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కలిగి ఉండాలని యువతకు పిలుపునిచ్చారు . రైతులకు పలు రకాల సూచనలు ఇస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే సబ్సిడీలు, భూసార పరీక్షలు, పంట మార్పిడి, రసాయన ఎరువులు తగ్గించి ఆర్గానిక్ ఎరువుల వాడకం, నీటి యాజమాన్యంలో బిందు సేద్యాన్ని ఉపయోగించే విధానం, పచ్చిరొట్ట వేయడం వల్ల ఉండే ఉపయోగాలు వివరి ంచారు. ప్రతి గ్రామాల రైతులకు అవగాహన కలిగించేందుకు తమ ఫౌండేషన్ ద్వారా రామ్ నాయక్, బాబురావు లను నియమించి ట్రైనింగ్ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బాబూలాల్, రవి, బన్సీలాల్, తరుణ్, భాస్కర్, ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు





**గార్ల :జనవరి 13,**
: సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు మహిళల ను ప్రోత్సహిస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయ మని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ అన్నారు. సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని ఈరోజు ముత్తి తండా గ్రామంలో ఉత్సాహభరితంగా నిర్వహించిన ముగ్గుల పోటీలను గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ ,గార్ల మండల అధ్యక్షులు మాలోత్ శాంతి కుమార్ లు కలసి ప్రారంభించారు. అనంతరం భూక్యా శ్రీను అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో హరి నాయక్ మాట్లాడుతూ ఇంటి పనులతో కలిపి లక్ష్యంగా ఏళ్లుగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. న్యాయనిర్ణేతలు మల్లెల నాగమణి, చింత మౌనిక లు నిర్ణయించిన విధంగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. బహుమతులు ప్రదాతగా మాజీ ఎంపిటిసి రుణ్వాల్ స్వరూప గారు సహకరించారు. ప్రథమ బహుమతి గుగులోతు కళ్యాణి,ద్వితీయ బహుమతి బానోత్ ధనలక్ష్మి,తృతీయ బహుమతి రున్వాల్ శైలజ బహుమతులతో పాటు పోటిలలో పాల్గొన్న 23 మందికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం నాయకులు రున్వల్ వీరన్న, భూక్య బద్రు, ధరావత్ శంకర్, బానోతు సెట్ రామ్, బుక్య పెద్ద కిషన్, తదితరులు ఉన్నారు.

# అన్నెపర్తి శివాజీ శర్మ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహన



**ప్రారంభించిన గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు**

**గుర్రంపోడు: జనవరి 13** :గుర్రంపోడు మండలం చా మలేడు గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా కీర్తిశేషులు అన్నేపర్తి రాధాకృష్ణ సైంటిస్ట్ పేరు మీద వారి తమ్ముడు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివాజీ శర్మ సోమవారం నాడు గ్రామస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమము లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుర్రంపోడు సబ్ ఇన్స్పెక్టర్ పసుపులేటి మధు బ్యాటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు,యువకులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనవసరమైన ఫైళ్లను ఓపెన్ చేయవద్దు చింతకాని ఎస్ఐ నాగుల మీరా




**చింతకాని: జనవరి 13 :**పండగల పేరుతో స్మార్ట్ ఫోన్లకు వచ్చే అనవసరమైన ఫైళ్లు, మెసేజ్లను ఓపెన్ చేయవద్దని చింతకాని ఎస్ఐ నాగుల మీరా సూచించారు. పండుగ డిస్కౌంట్లు, రీఛార్జిలు, బోనస్ పాయింట్లు తదితర మెసేజ్ లింకులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వాటిని ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ అయి ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంటుందన్నారు. వాటి విషయంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# లింగగిరి శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి గోదారంగనాథుల కళ్యాణం

**కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి-సృజన నూతన దంపతులు**



**చెన్నారావుపేట: 13 జనవరి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,లింగగిరి గ్రామంలో శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి-సృజన నూతన దంపతులు పాల్గొన్నారు. సంక్రాంతి పర్వదినంలో జరిగే జాతరలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అందులో భాగంగా 13న కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 14 సంక్రాంతి రోజు ఎడ్ల బండ్లు తిప్పి, 15న స్వామివారిని ఊరేగింపు నిర్వహిస్తారు. సోమవారం జరిగిన కళ్యాణ మహోత్సవంలో ఎస్సై దంపతులతో పాటు, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగి వేడుకలు



**ఓదెల : జనవరి 13 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం గ్రామంలో ప్రజలు భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు వేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాగే భారతీయ సం స్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ భోగి మం టలు వేసి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో, పాడిపంటలతో,జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ,కాసారపు శ్రీనివాస్ , కాసారపు ఐలయ్య , గాజుల శివశంకర్ ,
అటెపల్లి రాజు ,తుమ్మల సదయ్య , అమ్ముల మల్లయ్య ,గడ్డం రత్నం ,గంట లక్ష్మిమయ్య , గంధం శ్రీనివాస్ , గుండేటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకై ఫిబ్రవరి 7న జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి చలో హైదరాబాద్ నినాదం

**వెయ్యి గొంతులు లక్ష దప్పులు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ల సునీల్**



**చెన్నారావుపేట: 13 జనవరి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలో డప్పు కళాకారుల సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు అబ్బ దాసి యాకన్న ఆధ్వర్యంలో సోమవారం డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల సదానందం, డప్పు కళాకారుల సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు అబ్బదాసి యాకన్న పాల్గొని మాట్లాడుతూ: ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని మాదిగ సమాజం మొత్తం కూడా అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వెయ్యి గొంతులు లక్ష డప్పుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ల సునీల్, ఎమ్మార్పీఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల సదానందం,
ల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బహుజన ఒంటరి రాములు, సదిరం రాజు, మేకల రాజు, మాదాసి కొమురయ్య, జన్ను సాంబయ్య, గన్నారపు మల్లయ్య, మాదాసి సారయ్య, బిక్షపతి, మేకల దయాకర్, సుంకరి రాజు, బిక్షపతి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**మీర్పేట్ :జనవరి 13,**
:గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం బాలాపూర్ చౌరస్తా సమీపంలోని లోకాస్ స్కూల్ ఎదురుగా గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడి ఉందని స్థానికుల సమాచారం మేరకు పోలీసులకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలిం చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. మృతుడి వివరాలు తెలియలేదని, మృతుడి వివరాలు తెలిసినవారు మీర్ పేట్ పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ మేరకు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేసిన గుర్రంపోడు మాజీ సర్పంచ్ సయ్యద్ మియా




**గుర్రంపోడు : జనవరి13 :**నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం మాజీ సర్పంచ్ సయ్యద్ మియా గుర్రంపోడు మండల గ్రామాల ప్రజలకు సంక్రాంతి పండగ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరు పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 13 :**కొత్తగూడెం రాష్ట్ర ప్రజలకు అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఆనందం, ఐశ్వరం నిండిన జీవితం దక్కాలని, పండుగను కుటుంబసభ్యులు, స్నేహితులు, సమానంతో కలిసి హర్షాతిరేకల జరుపుకుంటూ శాంతిశాన్ని పంచుకోవాలని, రైతు, కార్మిక సంక్షేమం, విద్య, వైద్యం, అభివృద్ధి వంటి అంశాల్లో నియోజక ఁవర్గం ముందడుగువేయడంలో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పండుగ వేల ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వ శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 13 :**తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు కాంగ్రెస్ నాయకులు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖమ్మంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొంగులేటి కి బొకే ఇచ్చిన కొత్వాల బోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపి, ఆయన నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు ఉండేటి శాంతివర్ధన్, ఉండేటి ధనయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉనిక పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్న రిటైర్డ్ ఎం పీడీవో కటుకం ప్రభు





**కోరుట్ల , జనవరి 13:**మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు స్వీయ రచన ఉనిక పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్న రిటైర్డ్ ఎంపీడీవో కటుక%శీ% ప్రభు, మాజీ గవర్నర్ సతీమణి వినోద గారి చేతుల మీదుగా తాజ్ కృష్ణ బంజారాహిల్స్ లో ఆదివారం పుస్తకావిష్కరణ సభలో పాల్గొని, ఆమె చేతుల మీదుగా పుస్తకాన్ని అందుకున్నారు, ఈ పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ దత్తాత్రేయ, హరిబాబు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి పై హుజూరాబాద్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు




**హుజూరాబాద్, జనవరి 12:**సహచర జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పట్ల బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు హేయమైన చర్య అని హుజూరాబాద్ కాంగ్రెస్ శ్రేణులు అన్నారు. ఈ మేరకు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో అతనిపై ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేల పట్ల కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, వాడిన పదజాలం సరిగా లేదని ప్రజా సమస్యల పట్ల నిర్వహిస్తున్న సభలో గందరగోళం సృష్టించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందకుండా చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టప్రకారం అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుపతి, మండల అధ్యక్షుడు కిరణ్, హనుమాన్ దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్, మహిళా అధ్యక్షురాలు పుష్పలత, మండల అధ్యక్షురాలు లావణ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌ను ఖండించిన వినోద్ కుమార్.. కారణాలు చెప్పాలని డిమాండ్..!



**హుజూరాబాద్ :**హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు కారణాలు తెలుపకుండా అరెస్టు చేయడాన్ని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కౌశిక్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేస్తున్నారో?, ఏ సెక్షన్ కింద అదుపులో తీసుకున్నారో? ముందుగా చెప్పాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని వినోద్ కుమార్ అన్నారు.కారణాలు ముందస్తుగా చెప్పక పోవడం రాజ్యాంగం ప్రకారం తప్పు, ఇది చట్టం ముందు నేరం అని వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. కారణాలు ముందస్తుగా చెప్పకుండా, అకారణంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. వెంటనే కౌశిక్ రెడ్డిని విడుదల చేయాలని వినోద్ కుమార్ పోలీసులకు సూచించారు.

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

## కాపు సీతాలక్ష్మి కిరణ్ మెగా ఈవెంట్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు








**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 13 :**
కొత్తగూడెం రామవరం ఆరవ వార్డు ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ గ్రౌండ్ లో ఆదివారం ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కిరణ్ మెగా ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ ఎస్ ఆర్ కే టి స్కూల్ మేదర్ బస్తి కొత్తగూడెం డైరెక్టర్ అత్తిరామ్ కొత్తగూడెం మున్సిపాలిటీ 27వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ బాబు వారి సతీమణి భారతి ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ లక్ష్మణ్ వార్త తరంగాలు స్టాప్ రిపోర్టర్ రత్నకుమార్ తెలంగాణ ఉద్యమకారుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా కిరణ్ ఈవెంట్ ఆధ్వర్యంలో ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది సింగర్స్ సౌజన్య శేఖర్ మధురమైన గానాలతో అందరినీ ఆకట్టుకున్నారు యాంకర్ గా శిల్ప ముగ్గుల పోటీలకు వచ్చిన గ్రామస్తులని ఉత్తేజపరచుతూ ప్రోగ్రామ్ విజయవంత చేసే దిశగా వారు యాంకరింగ్ పలువురిని ఆకట్టుకున్నది. జూనియర్ ఎన్టీఆర్ రామ్ చరణ్ బాబాయి బాలకృష్ణ డూప్ ఆర్టిస్టులుగా ఉస్మాన్ సురేష్ లు పలువురిని ఆకట్టుకున్నారు.జడ్జిలుగా 27వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ బాబు వారి సతీమణి స్టాఫ్ నర్స్ భారతి ఉద్యమకారుడు రాజశేఖర్ వ్యవహరించినారు మొదటి బహుమతిగా గ్రైండర్ ను రెండవ మూడవ బహుమతులుగా మిక్సీలను విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఘనంగా శాలువాతో సత్కరించి బోకే అందజేసి షీల్డ్ ను కిరణ్ ఏ టు జెడ్ ఈవెంట్ ఆర్గనైజర్ గండికోట కిరణ్ కుమార్ ముఖ్యఅతిథితులకు అందజేయడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న పదిమందికి పట్టు చీరలు అందజేయడం జరిగింది మ్యూజికల్ చైర్ పెద్దవారికి చిన్నవారికి నిర్వహించి గెలుపొందిన వారికి జీవి మాల్ గిఫ్ట్ కూపన్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మజా కంపెనీ వారు ఆరుగురు కి గిఫ్ట్ లు అందజేయడం జరిగింది అనంత ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి తిలకించడానికి వచ్చినవారికి మజా వారు మజా లింకాలు అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సలేషన్ బహుమతులు అందజేయడం జరిగింది.

# మంద జగన్నాథం కి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నివాళి భద్రాచలం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 13 :**స్థానిక భద్రాచలం మండలం ఏ ఎస్ ఆర్ కాలనీ నందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొక్క వినేష్ మాదిగ ఆధ్వర్యంలో నివాళులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ రాష్ట్రంలో దేశంలో మాదిగల పక్షపాతిగా సమాజంలోని అన్ని వర్గాల సమస్యల సాధనలో భాగంగా నిష్పక్షపాతంగా వ్యవహరించినటువంటి వ్యక్తిగా మొదటి వరుసలో నిలిచిన మంద జగన్నాథం స్పష్టం చేస్తున్నాము ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తొలినాటి నుండి నేటి వరకు నిర్వహించిన ఉద్యమ ఘట్టాలలో ఎమ్మార్పీఎస్ కు అండగా నిలిచినటువంటి వ్యక్తిగా ఉన్నారని తెలియజేస్తున్నాము రాష్ట్రంలో కేంద్రస్థాయిలో అనేక పదవులు నిర్వహి స్తూ అటు ప్రభుత్వాలకు ఇటు తన జాతి సమస్య సాధన కోసం నిష్పక్షపాతిగా నిలుచున్నటువంటి వ్యక్తిగా మంద జగన్నాథం నిలిచారని అటువంటి వ్యక్తి ఈ రోజున మన మధ్యన లేకపోవడం దురదృష్టకరమని అదే విధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగా ఆలోచన విధానాలకు అనుగుణంగా అనుక్షణం నడిచినటువంటి వ్యక్తిగా నిలిచినారని అటువంటి మన జాతి బిడ్డ పెద్దలు మంద జగన్నాథం మాది ఎమ్మార్పీఎస్ మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ రాష్ట్ర జిల్లా మండల గ్రామస్థాయి కమిటీల నుండి స్పష్టమైన నివాళులర్పిస్తున్నామని అదే విధంగా వారి కుటుంబానికి బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొక్కా వినేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్యావని మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షురాలు గుండే సుహాసిని మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు కారుమంచి సతీష్ మాదిగ , ఎమ్మార్పీఎస్ ప్రచారకార్యదర్శి పేరాల శోభన్ బాబు సీనియర్ నాయకులు బొక్క రాంబాబు సత్తేనపల్లి సతీష్ సత్తేనపల్లి సమతా ధనలక్ష్మి ,భవని

## భారత సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం పండుగలు ప్రజల మధ్య స్నేహాన్ని పెంపొందించాలి

**మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**రామవరంలో ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 13 :**కొత్తగూడెం భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, భిన్నత్వంలో ఏకత్వం చాటుతున్న పండుగల ఉత్సవాలు ప్రజల మధ్య వ్యత్యాసాలను చేరిపేస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం రామవరం ఏరియాలోని పంజాబ్ గడ్డలో ఉల్లాసంగా మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి. పోటీల ప్రారంభం సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పాశ్యాత్య పోకడలకు దూరంగా ఉంటూ తెలుగు సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం నేటితరం యువతీ, యువకులకు ఉందన్నారు. నైపుణ్యతను ప్రదర్శించడానికి చక్కని వేదికగా ముగ్గుల పోటీలు నిలుస్తాయని, కుటుంబాల మధ్య స్నేహ బంధం పెంపొందుతుందన్నారు. మహిళలు సమాజ పోకడలపై అవగాహన పెంచుకొని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని, మహిళా రక్షణ చట్టాల అమలు, ప్రభుత్వ హామీల సాధనకోసం ఉద్యమాలవైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, బరిగెల సంపూర్ణ, పెయ్యాల రంగారావు, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే పదవి రద్దుచేసిఎన్నికల్లోపోటీ కి అనర్హుడిగా ప్రకటించాలి




**-స్పీకర్ కు విజ్ఞప్తి చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల , జనవరి 13:**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇతర అధికారులపై దౌర్జన్యం చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దుచేసి మరే ఎన్నికల్లో పోటీచేయకుండా అనర్హుడిగా ప్రకటించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు నిన్న కరీంనగర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్ కుమార్ పై దౌర్జన్యం చేసినటువంటి హుజురాబాద్ఎమ్మెల్యే కు రాజకీయ పరిజ్ఞానం లేదని అతను అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో శాసనసభ్యులకు మాట్లాడే అవకాశం ఉంటుందని అభివృద్ధిని సమీక్ష చేసే అవకాశం ఉంటుందని కానీ అతను ఏ పార్టీకి చెందిన వ్యక్తి అతనికి మైకెందుకు ఇచ్చారు అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఉద్దేశించి కౌశిక్ రెడ్డి అనడం దౌర్జన్యం చేయడం అతనికి మైకెందు ఇచ్చారని అనడం విడ్డూరంగా ఉందని కనీస పరిజ్ఞానం కూడా లేనటువంటి వ్యక్తి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అని అన్నారు డిడిఆర్సి సమావేశంలో అభివృద్ధి విషయాలపై సమీక్ష చేయాలని కానీ పలానా రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తికే పలనా రాజకీయ పార్టీ శాసనసభ్యుడికిమాత్రమే మైక్ ఇవ్వాలని ఎక్కడ ఉండదని ఈ మాత్రం జ్ఞానం లేని వ్యక్తి శాసనసభ్యుడుగా అనర్హుడని ఇతను శాసనసభ్యుడుగా కాకుండా వీధి రౌడీగా ప్రవర్తిస్తున్నాడనిజువ్వాడి కృష్ణారావు అన్నారుహుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికల్లో అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి కోవర్ట్ రాజకీయాలు నేరపి టిఆర్ఎస్ లో ఎమ్మెల్సీ పదవి పొందినటువంటి కౌశిక్ రెడ్డి విషయం ప్రజలందరికీ తెలుసని 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో హుజురాబాద్ లో పోటీ చేస్తూ తనకు ఓటు వేయకపోతే తాను తన కుటుంబ సభ్యుల ఆత్మహత్య చేసుకుంటామని నియోజకవర్గ ప్రజలను బ్లాక్ మెయిల్ చేశాడని ఈ విషయంలో కేసు నమోదు చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పన్నాల అంజిరెడ్డి ఉపాధ్యక్షులు ఎం ఏ నయిం జిల్లా బి సి సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ ఏలేటి మహిపాల్ రెడ్డి జిల్లా మైనారిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం ఏ వసి ఉర్ రహమాన్ తెడ్డు విజయ్ షకీల్ మాజీ కౌన్సిలర్ సోగ్రాభి కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్ పసుల కృష్ణప్రసాద్ చిట్యాల లక్ష్మీనారాయణ ముక్కెర లింబాద్రి ఎం డి సోహైల్ ఎం డి రియాజ్ ఎం డి వసీద్ ఎం డి అయూబ్ ఎల్లల వెంకట్ రెడ్డి బుస రాజేశ్వర్ సారు సురేష్ సురకంటి సతీష్ రెడ్డి పాల్గొన్నారు

# ఇంటి దగ్గరకే చెక్కులు



**12/1/2025/ నారాయణపేట జిల్లా మాగనూరు మండలం :** మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు "డాక్టర్" వాకిటి. శ్రీహరి గారి ఆదేశానుసారం మాగనూరు మండలం వర్కూర్ గ్రామానికి చెందిన దొబ్బలి. నాగప్పకు 60,000. ? రుపాయల సీఎం రిలీఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి ) ఫండ్ చెక్కును అందజేసిన మాగనూరు మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్,మాగనూర్ మండల వైస్ ఎంపీపీ దూళ్ళ తిప్పయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమప్ప అనిల్ రెడ్డి, మొగులప్ప,శివ,వెంకటప్ప, నరసింహ,నరేష్ మాగనూర్ చంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు

## కార్మికులకు అండ! కార్మిక సంక్షేమ సంఘం జెండా!! హక్కులకై ఐక్యతా, ప్రతిఘటనా పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలి

**కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్**

**కార్మిక సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరణ**

**షాద్ నగర్ జనవరి13:**కార్మికులకు ఎక్కడ అన్యాయం జరిగినా, బాధితులు ఏ రంగంలో ఉన్నా వెంటనే స్పందించి వారి సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తన్న సంఘం ఏదైనా ఉంది అంటే అదే కార్మిక సంక్షేమ సంఘం అని రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు.. ఈ రోజు కార్మిక సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర కేలండర్ ను షాద్ నగర్ పట్టణంలో టూ వీలర్ , ఫోర్ వీలర్ మెకానిక్ లు మరియు డీజిల్ %డ% ఆటో ఎలక్ట్రిక్ మెకానిక్ కార్మికులు ఆవిష్కరించారు.. కార్మిక సంక్షేమ సంఘం ఏర్పాటు నుండి నేటి వరకు ప్రతీ సంవత్సరం కేలండర్ ను ఒక వినూత్న పద్ధతిలో అన్నీ రంగాల ప్రముఖులు, కార్మికుల సమక్షంలో ఆవిష్కరించడం ఆనవాయితీ. ఒకో సారి ఒకో రకంగా మంత్రులు, ఎంఎల్ఏ లు, కార్మిక శాఖ అధికారులు, పోలీసు అధికారులు, అడ్డ మీద కూలీలు, మున్సిపల్ కార్మికులు,



జర్నలిస్ట్ లు ఇలా ఈసారి మోటార్ ఫీల్డ్.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా కార్మిక, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం అని, కార్మిక సంక్షేమ సంఘం జెండా కార్మికులకు అండా అన్నారు. రాబోయే కాలంలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు ఐక్యంగా తమ హక్కుల కొరకు ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కోడా ప్రభుత్వాలు యాజమాన్యాల కు అనుకూలంగా వ్యవహరిస్తూ,, కార్మిక హక్కులను విఘాతం కలిగిస్తున్నారని, ప్రవేట్ పరిశ్రమలో స్థానికులకు 75 శాతం ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తూ అధికారికంగా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై త్వరలో షాద్ నగర్ లో పెద్ద ఎత్తున రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ సంఘం నాయకులు బంటారం సుధాకర్ గౌడ్,
నాచారం అశోక్ కుమార్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి, టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు అశోక్ రెడ్డి, భాస్కర్, రాజేష్ , ఫోర్ వీలర్, డీజిల్ మెకానిక్, ఆటో ఎలక్ట్రిక్, వీల్ అలైన్మెంట్ నాయకులు మఠం శ్రవణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, మురళీ, హర్షవర్ధన్, మరియు సునీల్, రాజేష్ ,పవన్, జంగయ్య, అమీర్, పూర్ణ, మిర్యాల రమేష్, మామిడి శ్రీనివాస్,స్నేహ మిత్ర బృందం సభ్యులు వెంకటేష్ గౌడ్, సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న ఘనత మా ప్రభుత్వానిది షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ జనవరి13:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో విలేకర్ల సమావేశం ఏర్పటు చేశారు. నాలుగు పథకాలను ఈ సంక్రాతికి ప్రవేశపెడుతున్న ముఖ్యమంత్రి కి, కేబినెట్ కు ధన్యవాదములు తెలిపారు. గత ప్రభుత్వం రైతు బందు పేరిట పెద్దలకు, గుట్టలకు, రోడ్లకు కూడా కట్టబెట్టి ప్తజాదనాన్ని 21000 కోట్లు వృధా చేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేసి కేవలం సాగు చేస్తున్న రైతులకు మాత్రమే ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కమిటీ లు వేసి రైతు భరోసా కు అర్హులైన రైతులను గుర్తించి బహిర్గతంగా గ్రామ సచివాలయం లో వెల్లడిస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో ఇల్లు లేని పేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించడమే ధ్యేయమన్నారు. భూమి లేని నిరుపేదలకు ఉపాధి హామీ పథకాన్ని పాటిష్టంగా అమలు చేస్తామన్నారు.
బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లు అసంపూర్తిగా, నాణ్యత లేకుండా నిర్మించి నివాసలకు నిరూపయోగంగా ఉన్నాయన్నారు. రాష్టం లో గత పది సంవత్సరాలనుండి ఒక్క రేషన్ కార్డు కూడా వ్వలేదని, త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తూ, పేదలకు సోనా మాసూరి బియ్యం పంపిణి చేస్తామన్నారు.

## హెచ్-1బీ వీసాలపై ఆధార పడం.. తేల్చేసిన హెచ్‌సీఎల్ టెక్..!




**హైదరాబాద్ :**హెచ్-1బీ వీసా పై ప్రముఖ ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కీలక వ్యాఖ్యలు చేసింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికవ్వడంతో భారత ఐటీ కంపెనీలకు హెచ్-1బీ వీసా జారీపై ప్రభావం పడుతుందని తెలు స్తోంది. దీనిపై హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ చీఫ్ పీపుల్స్ ఆఫీసర్ రామచంద్రన్ సుందరరాజన్ స్పందిస్తూ.. తమ సంస్థ హెచ్-1బీ వీసా లపై ఆధారపడి పని చేయబోదని చెప్పారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

**ప్రతి క్రీడాకారుడు క్రీడ స్ఫూర్తిని చాటాలి**

**కాంగ్రెస్ ములమర్రి తండా గ్రామ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ రవి నాయక్**

**సన్ రైజర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్స్**



**మరిపెడ :**క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని కాంగ్రెస్ మూలమర్రి తండ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ రవి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్క రించుకొని సోమవారం సన్ రైజర్స్ యూత్ అసోసియేషన్ మూలమర్రి తండా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మొదటి, ద్వితీయ బహుమతుల దాత వాంకుడోత్ రవి నాయక్ మాట్లాడుతూ క్రీడలతో మంచి స్నేహ సంబంధాలు పెంపొందడంతో పాటు శారీరక ధృడత్వం,మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు.చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు.క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు

## ఐద్వా,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరిపెడ బంగ్లా లో ముగ్గుల పోటీలు



**:-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా కేంద్రంలో ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ, మన దేశ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ మహిళలకు మనోధైర్యాన్ని ఇవ్వడానికి ఈ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని తెలియజేశారు, సంక్రాంతి పండుగ అంటే మత సంబంధిత కాదు ప్రకృతి సంబంధమైన పండుగ, సమస్త జాతికి జీవనాడీ అయినా వ్యవసాయ పండుగ అని , పాడిపంటలు సిరిసంపదలు ఇంటికి తరలి వచ్చే పర్వదినం అనీ అని మధు తెలియజేశారు, ముగ్గుల పోటీ విజేతలు అయిన అంగడి శ్వేత వాడపల్లి మహేశ్వరి అవంతికా కూ బహుమతులను అందజేశారు,
ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు బాణాల రాజన్నా, బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్ రాజు, ప్రమీల సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు

## సంస్కృతికి ప్రతిబింబాలు రంగవల్లులు



**:-తొర్రూరు :**సంస్కృతికి ప్రతిబింబాలు సప్త వర్ణాల రంగవల్లులు అని నెహ్రూ యువ కేంద్రం వరంగల్ సూపరిటె ండెంట్ బానోతు దేవిలాల్ అన్నారు. వరం గల్ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని హచ్చు తండా పంచాయతీ ఆవరణలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు ఈ పోటీలు నిర్వహించగా.పల్లె సంస్కృతి, సాంప్రదాయాలు, వర్తమాన అంశాలను మేళవించి చక్కని చుక్కల ముగ్గులను మహిళలు, యువతులు ఆవిష్కరించారు.పోటీల్లో గుగులోత్ శ్యామల ప్రథమ బహుమతి సాధించగా, బానోతు అర్చన, లూనావత్ త్రిషలు ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు ముఖ్యఅతిథి దేవిలాల్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .రంగురంగుల ముగ్గులు వేయడం మానసిక ప్రశాంతతకు దోహదపడుతుందని తెలిపారు. యువతలో అంతర్గత నైపుణ్యాలు వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు ద్వాద పడతాయన్నారు. యువతరమే దేశానికి భవిష్యత్తు అని, వారి ప్రతిభ నైపుణ్యాలను వేగులోకి తీసుకురావడమే నెహ్రూ యువ కేంద్రం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి లూనావత్ అఖిల్ నాయక్, ప్రతినిధులు నవీన్, బాలాజీ, యాకన్న , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత కేసులలో ఇరుక్కో వద్దు బెట్టింగులకు, జూదాలకు దూరంగా ఉండాలి

**ఈ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్**

**పినపాక:**సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం పినపాక మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ వద్ద ఆయన మాట్లాడారు. ముందుగా మండల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోడిపందాలను ఉద్దేశించి మాట్లాడుతూ మండల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా కోడిపందాలు ఆడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, పందెపు రాయుళ్లను ప్రత్యేకమైన ఫోర్స్ తో పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడలు పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కోడిపందేలు, పేకాట నిర్వహుకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూద క్రీడలు కాకుండా సాంప్రదాయ



ఆటలు ఆడుకోవాలని సూచించారు. కోడీ పందేలు, పేకాట, గుండాట ఇలా ఏ జూద వ్యసనమైనా ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబో మన్నారు. కోడి పందేల జూదరులు, పేకాట నిర్వహకులపైఇప్పటికే నిఘా పెట్టినట్లు చెప్పారు. కోడి పందేలు, జూదాల వల్ల ప్రజలు సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశ పడి పందేలు కాసి డబ్బును నష్టపోతున్నారన్నారు.దీనివలన వారి కుటుంబాలలో పండగ పూట కుటుంబం ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా మండలంలో కోడి పందేలు నిర్వహించినా,పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నట్లు చెప్పారు. యువత ఇటువంటి కేసులలో ఉంటే వారి యొక్క భవిష్యత్తు అంధకారం అవుతుందని, ఇతర దేశాలలో ఉద్యోగాల కొరకు వెళ్లే వారికి, ప్రభుత్వ ఉద్యోగాలు పొందే సమయంలో, పాస్ పోర్టు పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మండలంలో ఎక్కడైనా కోడిపందేలు ఆడినా, జూదం ఆడినా సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ పాత్రికేయులు అప్పారెడ్డిగూడెం భీమయ్య కుటుంబ సభ్యులు



**రాజేంద్రనగర్ :**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను రాజేంద్రనగర్ కు చెందిన సీనియర్ పాత్రికేయులు అప్పారెడ్డిగూడెం ఏ.భీమయ్య కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ను కలిసారు.వీర్లపల్లి శంకర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాన న్నారు.వీర్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన శంకర్ అంచెలంచలుగా ఎదిగి ఎమ్మెల్యే కావడం సంతోషకరమైన విషయం అన్నారు. నిజాయితీకి మారుపేరుగా వీర్లపల్లి శంకర్ నిలిచాడన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సర కాలంలోనే నియోజకవర్గంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతున్న ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ఇచ్చి ఆశీర్వదించాలన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసిన వారిలో సీనియర్ పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య తో పాటు ఆయన సతీమణి ఎ.మాధవి, కుమారుడు ఎ.శశాంక్ లు ఉన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్



**:-మరిపెడ :**నియో జక ప్రజలకు మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచం ద్రనా యక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం సమగ్ర అభివృద్ధి కోసం, ఈ నూతన సంవత్సరంలో హామీలన్నీ అమలు చేసి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. సంక్రాంతి నుండి ప్రజలు నూతన ఆలోచనలతో కుటుంబ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో, బంధుమిత్రులతో కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరారు.

## సమాజంలోని సమస్యలను వెలికి తీసి ప్రజల ముందు ఉంచడంలో 3 ముందుంది

**ప్రజా సమస్యలను ఎత్తి చూపిస్తూ ప్రజల్లో 3ప్రత్యేకంగా నిలిచింది.**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**3 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్ నగర్ జనవరి13:**3నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 3%ఱ౨% షాద్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వానరసి జగన్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. ఈ సంధ్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ఎత్తి చూపిస్తూ ప్రజల్లో 3ప్రత్యేకంగా నిలిచిందన్నారు. నిత్యం సంచలనాత్మక వార్తలతో ప్రభంజనం సృష్టిస్తోందన్నారు. ప్రజా సంక్షేమ వార్తలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలి అన్నారు. సమాజంలోని సమస్యలను వెలికి తీసి ప్రజల ముందు ఉంచడంలో 3ముందుంది అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసే వారికి ఎప్పుడు ప్రజల అండదండలు ఉంటాయని తెలిపారు. నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రజలకు అందించిన 3 మేనేజ్మెంట్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వానరసి జగన్, శ్రీకృష్ణ, ముప్పిడి జగన్,శేఖర్,రాఘవేందర్ ,కుమార్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఫత్యక్ష పన్ను వసూళ్లలో 16శాతం వృద్ధి.. రూ.16.90 లక్షల కోట్లకు చేరిన టాక్స్..!




**హైదరాబాద్ :**ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ నికర ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 15.88 శాతం వృద్ధి చెందాయి. 2024 ఏప్రిల్ నుంచి ఈ నెల 12వ తేదీ వరకూ సుమారు రూ.16.90 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్నులు వసూలయ్యాయని కేంద్ర ప్రభుత్వం సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. నాన్ కార్పొరేట్ పన్నులు.. ప్రధానంగా వ్యక్తిగత ఆదాయం పన్ను రూ.8.74లక్షల కోట్ల పై చిలుకు వసూలైందని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) తెలిపింది. గతేడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ నెల 12వరకూ నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు సుమారు రూ.7.68లక్షల కోట్లు అని వెల్లడించింది. నెట్ సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్స్ టాక్స్ (ఎస్‌టీటీ) రూపేణా రూ.44,538 కోట్లు వసూలైందని సీబీడీటీ తెలిపింది. ఇదే కాలంలో టాక్స్ రీఫండ్స్ 42.49 శాతం వృద్ధితో రూ.3.74లక్షల కోట్లకు చేరుకున్నాయి.గతేడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈనెల 12 వరకూ స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 20 శాతం వృద్ధితో రూ.20.64 లక్షల కోట్లకు చేరాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.22.07లక్షల కోట్లు ఉంటాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ అంచనాల్లో పేర్కొన్నారు. ఇందులో కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.10.24లక్షల కోట్లు, వ్యక్తిగత ఆదాయం పన్ను, ఇతర పన్ను వసూళ్లు రూ.11.87 లక్షల కోట్లు ఉంటాయని కేంద్రం అంచనా వేసింది.

# బాలకృష్ణ కెరీర్ బిగ్గెస్ట్ ఓపెనింగ్.. డాకు మహారాజ్ ఫస్ట్ డే వసూళ్లు ఎంతో తెలుసా..?

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన డాకు మహారాజ్ థియేటర్లలో సందడి చేస్తోంది. బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109తెరకెక్కిన ఈ మూవీ జనవరి 12న (ఆదివారం) ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాగా సూపర్ హిట్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా వరల్డ్ వైడ్‌గా ఓపెనింగ్ డేన డాకు మహారాజ్ రూ.56 కోట్లు వసూళ్లు రాబట్టింది.బాలకృష్ణ కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ ఓపెనింగ్ కావడం విశేషం.డాకు మహారాజ్ సంక్రాంతి బ్లాక్ బస్టర్స్‌లో ఒకటిగా నిలువడం ఖాయమని తాజా ఫిగర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. మరి రాబోయే రోజుల్లో బాలకృష్ణ



వసూళ్ల పర్వం ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, ప్రగ్యాజైశ్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. రోనిత్ రాయ్, శ్రద్ధా శ్రీనాథ్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషించారు.
ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్ విలన్‌గా నటించాడు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కించారు

# ఊర్వశి రౌతేలాతో బాలకృష్ణ స్టెప్పులు.. ముద్దులతో ముంచెత్తిన డాకు మహారాజ్..

హిందూపురం ఎమ్మెల్యే, టాలీవుడ్ సీనియర్ నటుడు బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో.. ఆ మూవీ యూనిట్ ఆదివారం రాత్రి సక్సెస్ పార్టీ నిర్వహించింది. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగిన ఈ పార్టీకి బాలకృష్ణతో పాటు ఆ సినిమా దర్శకుడు, నిర్మాత, హీరోయిన్లు, పలువురు హీరోలు హాజరై సందడి చేశారు.డాకు మహారాజ్ సక్సెస్ పార్టీలో బాలయ్యతో పాటు యంగ్ హీరోలు విశ్వక్సేన్, సిద్ధూ జొన్నలగడ్డ హంగామా చేశారు. సిద్ధూ, విశ్వక్సేన్ చెంపలపై బాలయ్య ముద్దులు పెట్టి.. అందర్నీ హుషారుపరిచారు. ఈ ఇద్దరు హీరోలు కూడా బాలకృష్ణపై తమకున్న అభిమానాన్ని చూపించారు. ఈ ముద్దుల వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. నా సక్సెసే మీ సక్సెస్ అని, ఇది ఫిల్మ్ ఇండస్ట్రీ సక్సెస్ అని డాకు మహారాజ్ పేర్కొన్నారు.ఇక ఊర్వశి రౌతేలాతో బాలయ్య మళ్లీ స్టెప్పులేశారు. దబిడి దిబిడి పాటకు



డ్యాన్స్ చేస్తూ ఊర్వశితో ఊగిపోయారు బాలయ్య. బాలయ్య స్టెప్పులేస్తూ ఆమె దగ్గరకు రాగానే.. ఊర్వశి అటు నుంచి పక్కకు వెళ్లిపోయింది. అయితే ఈ వీడియోని ఊర్వశి తన ఇన్‌స్టాలో పోస్టు చేయడంతో వైరల్ అయింది.దబిడి దిబిడి పాట స్టెప్పులపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే అయిన బాలకృష్ణతో అసభ్యకరమైన స్టెప్పులు వేయించారంటూ శేఖర్ మాస్టర్‌ను నెటిజన్స్ ఏకిపారేశారు. కూతురు వయసున్న ఊర్వశి రౌతేలాతో బాలయ్య అలాంటి స్టెప్పులేయడం అసభ్యకరంగా ఉందని కామెంట్ చేశారు. సక్సెస్ పార్టీలో మరోసారి ఊర్వశితో బాలయ్య అదే స్టెప్పులేయడం కాస్త వైరల్ అయింది.ఇక బాలకృష్ణ హీరోగా నటించిన డాకు మహారాజ్ సినిమాకి బాబీ దర్శకత్వం వహించారు. ప్రగ్యా జైశ్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్లుగా, బాబీ డియోల్ నెగటివ్ రోల్లో నటించారు. నాగవంశీ, సాయి సౌజన్య ఈ మూవీని నిర్మించారు. సంక్రాంతి కానుకగా చాలా గ్రాండ్‌గా నేడు ఆదివారం సినిమా విడుదలైంది. ప్రారంభం నుంచే పాజిటివ్ టాక్ వస్తుంది.

# సెలబ్రేషన్స్ షురూ.. సినీతారల విషెస్..

తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో మోహన్‌బాబు, విష్ణు పాల్గొన్నారు. భోగి మంటలు వేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు. 'దేశ వ్యాప్తంగా సంక్రాంతి సెలబ్రేషన్స్ మొదలయ్యాయి. తెలుగువారి పెద్ద పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. సోమవారం భోగి సందర్భంగా భోగి మంటలు వేస్తూ.. సందడి చేస్తున్నారు. సినీ తారలు అభిమానులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. జూనియర్ ఎన్టీఆర్ అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేశారు. సాయిధరమ్ తేజ్, రామ్ పోతినేని కూడా విషెస్ తెలిపారు. సినిమా టైమింగ్‌లుతిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో మోహన్‌బాబు, విష్ణు పాల్గొన్నారు. భోగి మంటలు వేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు. "ప్రతి రోజు బాగుండాలని భగవంతుడిని కోరుకుంటాం. అందరూ బాగుండాలి. సంక్రాంతి అంటే రైతు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. ఇలాంటి పండగలను ఆనందంగా జరుపుకోవచ్చు. సినిమా మిత్రులకు వారు తీసిన సినిమా హిట్ అయితేనే నిజమైన పండగ. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, కరవు కాటకాలు రాకూడదని,



రైతు బాగుండాలని కోరుకుంటున్నా. జాగ్రత్తగా పండగ చేసుకోండి" అంటూ అందరికీ సంక్రాంతి విషెస్ చెప్పారు మంచు విష్ణు.సినిమా టైమింగ్‌లువైజాగ్‌లో జరుగుతోన్న



సంక్రాంతి వేడుకల్లో సాయికుమార్ కుటుంబసమేతంగా పాల్గొన్నారు. 1975 జనవరిలో తన మొదటి సినిమా విడుదలైందని.. తాను ఇండస్ట్రీకి ప్రత్యేకమన్నారు.

# ఆయన నమ్మకం నిజమైంది

'బాలకృష్ణగారి కెరీర్లోని గొప్ప సినిమాల్లో ఒకటిగా 'డాకు మహారాజ్' నిలుస్తుందని గతంలో ఓ ప్రెస్‌మీట్ సందర్భంగా నిర్మాత నాగవంశీ అన్నారు. ఆయన ఈ సినిమాను అంత నమ్మారు. ఈరోజు ఆయన నమ్మకం నిజమైంది. ప్రేక్షకుల్లో వస్తున్న స్పందన చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. 2023 సంక్రాంతికి 'వాల్తేరు వీరయ్య'తో హిట్ అందుకున్నా. ఈ సంక్రాంతికి 'డాకు మహారాజ్'తో వచ్చా. సంక్రాంతి నాకు ప్రత్యేకమైన పండుగలా మారిపోయింది. తమన్ సంగీతం, విజయ్ కార్తీక్ ఛాయాగ్రహణం ఈ సినిమాకు ప్రధాన బలాలు. బాలకృష్ణగారి తర్వాత ఈ సినిమాకు మెయిన్ పిల్లర్స్ వీరిద్దరే.మనసుపెట్టి సినిమా చేస్తే దాన్ని ప్రేక్షకులు గుండెల్లో పెట్టుకుంటారని 'డాకు మహారాజ్'తో రుజువైంది.' అని దర్శకుడు బాబీ కొల్లి అన్నారు. ఆయన దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన చిత్రం 'డాకు మహారాజ్'. ఆదివారం విడుదలైన ఈ సినిమా బ్లాక్‌బస్టర్



టాక్ తెచ్చుకున్నదని టీమ్ ఆనందం వ్యక్తం చేస్తూ ఆదివారం హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ వారం అనంతపూరంలో సక్సెస్‌మీట్ నిర్వహించనున్నామని, అద్భుతమైన విజయాన్నిచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలని నిర్మాత సూర్యదేవర నాగవంశీ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అజిత్ కుమార్ విదాముయార్చి ట్రైలర్ అనౌన్స్‌మెంట్ టైం ఫిక్స్..!

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమాంబ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి ఒకటి. ఏకే 62గా వస్తోన్న ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది.తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ ట్రైలర్‌ను ఎప్పుడు లాంచ్ చేయబోతున్నారనే దానిపై రేపు క్లారిటీ ఇవ్వనున్నారు.



లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్ర పోషిస్తుండగా.. రెజీనా కసాండ్రా మరో కీ రోల్‌లో నటిస్తోంది. ఆరవ్ కీ మరో ముఖ్య పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే విదాముయార్చి నుంచి షేర్ చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఈ చిత్రంలో అజిత్ కుమార్ మరోవైపు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63 కూడా చేస్తున్నాడు. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఈ మూవీని జనవరి 31న కానీ లేదా ఫిబ్రవరి 7న కానీ విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ ఉంది.

## పలుకరించవేంది ఓ దొరా.. రాంచరణ్ గేమ్ ఛేంజర్ అరుగు మీద వీడియో సాంగ్ ప్రోమో




గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం గేమ్‌ఛేంజర్ శంకర్ దర్శకత్వం వహించిన జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంటోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించారని తెలిసిందే. ఇందులో రాంచరణ్, అంజలి పోర్షన్‌కు సంబంధించిన అప్పన్న, పార్వతి పాత్రలు సినిమాకే హైలెట్‌గా నిలిచాయని ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది.తాజాగా ఈ క్రేజీ కాంబోలో వచ్చే అరుగు మీద వీడియో సాంగ్ ప్రోమోను విడుదల చేశారు మేకర్స్. అలికి పూసిన అరుగు మీద కల్కి సుందరినై కూసుంటే.. పలుకరించవేంది ఓ దొరా అంటూ అప్పన్న కోసం పార్వతి పాడుతున్న పాట ప్రోమో మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకోవడమే కాదు.. అప్పన్న, పార్వతి ఎమోషనల్ జర్నీ మూవీ లవర్స్‌ను భావోద్వేగానికి లోను చేస్తుంది. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటను ఎస్ థమన్, రోషిని జేకేవీ పాడారు. ఈ వీడియో సాంగ్ ప్రోమోపై మీరూ ఓ లుక్కేయండి మరి.ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, కీలక పాత్రలు పోషించారు.

## దావూది సాంగ్‌ను దించేసిన బుడ్డోడు.. తారక్ రిప్లై ఇదే



సోషల్ మీడియాలో చిన్నారుల డ్యాన్స్ వీడియోలు తరచూ చూస్తూనే ఉంటాం. అయితే కొన్ని వీడియోలు మాత్రం నెటిజన్లను కట్టిపడేస్తుంటాయి. అలాంటి వీడియోనే ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. తారక్ నటించిన దేవర సినిమాలోని దావూది సాంగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో తెలిసిందే. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాప్ ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే ఇదే పాటకు ఓ స్కూల్ ఈవెంట్‌లో ప్లే చేశారు.చిన్నారులంతా కలిసి డ్యాన్స్ చేయగా.. అందులో ఉన్న ఓ బుడ్డోడు మాత్రం దావూది సాంగ్‌కు చాలా స్టైలిష్‌గా డ్యాన్స్ చేసి ఔరా అనిపిస్తున్నాడు. విద్యార్థులంతా దావూది స్టెప్పులేస్తుంటే అందులో ఉన్న ఓ చిన్నోడు.. మధ్యలో ఉన్న బుడ్డోడికి బ్లాక్ గాగుల్స్ ఇచ్చాడు. ఇంకేంటి ఆ గాగుల్స్ పెట్టాక మరింత చెలరేగిపోయాడు. ఈ వీడియో నెటిజన్లను కట్టిపడేస్తుంది. ఇక ఈ వీడియో తారక్ కంటపడటంతో ఇంప్రెస్ అయ్యాడు.


## హార్దిక్ పాండ్యాతో జాన్వీ కపూర్ డేటింగ్..? నిజమేంటంటే..?



క్రికెటర్ హార్దిక్ పాండ్యా స్టార్ నటి జాన్వీ కపూర్‌డేటింగ్‌లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. అందుకు కారణం ఇద్దరూ చనువుగా ఉన్న ఫొటోలు వైరల్ కావడమే. వీరిద్దరూ కలిసి ఇటీవలే మాల్దీవుల్లో విహరించినట్లు ఆ ఫొటోలను బట్టి తెలుస్తోంది. జాన్వీ-పాండ్యా సముద్ర తీరంలో విహరిస్తూ, సన్నిహితంగా కనిపించారు.ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు హార్దిక్ జాన్వీ పీకల్లోతు ప్రేమలో ఉన్నారంటూ మాట్లాడుకోవడం మొదలు పెట్టారు. దీంతో రంగంలోకి దిగిన నేషనల్ మీడియా ఫ్యాక్ట్ చెక్ నిర్వహించగా అసలు విషయం బయటపడింది. ఈ ఫొటోలు నిజం కాదని తేల్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో క్రియేట్ చేసినవిగా తేల్చింది. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ వచ్చిన వార్తలు కేవలం పుకార్లు మాత్రమే అని స్పష్టమైంది.కాగా, హార్దిక్ పాండ్యా ఇటీవలే తన భార్య నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే.

# భారత్-పాక్ రైవల్రీపై క్రేజీ డాక్యుమెంటరీ.. ఆ ఓటీటీలోనే స్ట్రీమింగ్

క్రికెట్‌లో చిరకాల ప్రత్యర్థులు అనగానే అందరికీ గుర్తుకొచ్చేది భారత్-పాకిస్థానే. ఈ దాయాదుల మధ్య మ్యాచ్ అంటే చాలు.. క్రికెట్ అభిమానులు టీవీలు, ఫోన్లకు అతుక్కుపోతారు. గ్రౌండ్‌లో జరుగుతోంది మ్యాచా? లేక యుద్ధమా? అనే అనుమానం కలుగుతుంది. ఇరు జట్ల ఆటగాళ్లు విజయమో.. వీరస్వర్గమో అన్న రేంజ్‌లో పోరాడతారు. సిరీస్, ట్రోఫీల కంటే ఈ మ్యాచ్‌లో నెగ్గడమే ఇరు టీమ్స్‌కు ప్రతిష్టాత్మకం. ఓడిపోతే అభిమానుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వస్తాయి కాబట్టి పరాజయం అనే ఊసే లేకుండా చూసుకుంటారు ఆటగాళ్లు. ఇంత తోపు రైవల్రీగా పేరు తెచ్చుకున్న భారత్-పాక్ మ్యాచులు ఒక ఓటీటీలోకి వచ్చేశాయి.



కపిల్ దేవ్ నుంచి సచిన్ టెండూల్కర్ ఎరా వరకు.. మహేంద్ర సింగ్ ధోని నుంచి విరాట్ కోహ్లీ కాలం దాకా పాకిస్థాన్‌తో ఎన్నో ఉత్కంఠ మ్యాచుల్లో తలపడింది టీమిండియా. వీటిల్లో వన్డే వరల్డ్ కప్, టీ20 ప్రపంచ కప్, ఆసియా కప్.. ఇలా ఎన్నో మర్చిపోలేని మెగా ఫైట్స్ ఉన్నాయి. కోట్లాది మంది చూసేందుకు ఎగబడటం, టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోవడం, స్టేడియంలో యుద్ధ వాతావరణం, కామెంట్రీలో కవ్వింపులు, టెలికాస్టింగ్‌లో పోటీలు, యాడ్స్‌తో రెచ్చగొట్టడాలు.. ఇలా ఈ మ్యాచుల చుట్టూ ఎన్నో విషయాలు ముడిపడి ఉన్నాయి. వాటన్నింటిపై ఓ డాక్యుమెంటరీ రూపొందించారు. ఇది ఫిబ్రవరి 7వ తేదీ నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది.వాళ్ల ఇంటర్వ్యూలు కూడా..క్రికెట్‌లో భారత్-పాక్ మధ్య అంతులేని యుద్ధం జరుగుతూ ఉంటుంది. ఈ టీమ్స్ పోటీపడిన ప్రతిసారి గ్రౌండ్ వార్ జోన్‌లా మారుతుంది. అందుకే దీనిపై తయారు చేసిన డాక్యుమెంటరీకి ‘ది గ్రేటెస్ట్ రైవల్రీ: ఇండియా వర్సెస్ పాకిస్థాన్’ అని నామకరణం చేశారు. దీన్ని ప్రముఖ దర్శకుడు చంద్రదేవ్ భగత్, స్టెవార్ట్ సుగ్ తెరకెక్కించారు. ఇందులో మ్యాచులకు సంబంధించిన ఫీడ్‌తో పాటు వెటరన్ ప్లేయర్లు వీరేంద్ర సెహ్వాగ్, సౌరవ్ గంగూలీ, సునీల్ గవాస్కర్, షోయబ్ అక్తర్, ఇంజమామ్ ఉల్ హక్, వకార్ యూనిస్, జావేద్ మియాందాద్, రవిచంద్రన్ అశ్విన్ తదితరుల ఇంటర్వ్యూలు కూడా ఉంటాయి.

# కొడుకు బౌలింగ్.. తండ్రి క్యాచింగ్.. క్రికెట్ హిస్టరీలో ఎప్పుడూ చూడని సీన్

పిల్లల ముఖంలో నవ్వు చూసేందుకు, వాళ్లను సంతోష పెట్టేందుకు ఎంత కష్టపడేందుకైనా తల్లిదండ్రులు వెనుకాడరు. ఎన్ని ఆటుపోట్లు, కష్టనష్టాలు వచ్చినా తట్టుకొని.. వారసుల సక్సెస్‌లో తమ విజయాన్ని చూసి ఎంజాయ్ చేస్తుంటారు. వాళ్లకు నచ్చిన కెరీర్‌లో ఎదిగేందుకు ప్రోత్సహించే పేరెంట్స్ ఎందరో ఉన్నారు. పిల్లలు అనుకున్నది సాధించినప్పుడు తాము రీచ్ అయినంత హ్యాపీ ఫీల్ అవుతారు. అలాగే ఓ తండ్రి తన కొడుకును క్రికెటర్ చేయాలనుకున్నాడు. స్టేడియంలో అతడు బౌలింగ్‌తో అదరగొడితే చూడాలని అనుకున్నాడు. మ్యాచ్‌కు కూడా వెళ్లాడు. కానీ అక్కడ అంతా రివర్స్ అయింది. కొడుకు బౌలింగ్‌లో ప్రత్యర్థి బ్యాటర్ దంచికొట్టాడు. ఇదే క్రమంలో ఓ సిక్స్ కొట్టగా.. అది కాస్తా బౌలర్ తండ్రి కూర్చున్న చోటకు వెళ్లడం, అతడు దాన్ని అందుకోవడం క్షణాల్లో జరిగిపోయాయి. ఇది బిగ్‌బాష్ లీగ్‌లో చోటుచేసుకుంది.లైవ్ చూస్తూ పట్టేశాడు!బిగ్‌బాష్ లీగ్‌లో భాగంగా అడిలైడ్ స్ట్రైకర్స్, బ్రిస్బేన్ హీట్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఓ వినూత్న ఘటన జరిగింది. ఓ బౌలర్ వేసిన బంతిని బ్యాటర్ స్టేడియంలోకి తరలించగా.. అక్కడే మ్యాచ్‌ను తిలకిస్తున్న ఆ బౌలర్ తండ్రి క్యాచ్ పట్టేశాడు. ఇది బ్రిస్బేన్ హీట్ ఇన్నింగ్స్ సమయంలో చోటుచేసుకుంది. అడిలైడ్ పేసర్ లియామ్ హస్కెట్ బౌలింగ్‌లో బ్యాటర్ కొట్టిన బంతి డీప్ మిడ్ వికెట్ మీదుగా సిక్స్‌కు వెళ్లింది. అయితే స్టాండ్స్‌లో పడిన బంతిని అక్కడే ఆడియెన్స్ మధ్యలో కూర్చున్న బౌలర్ హస్కెట్ తండ్రి క్యాచ్ అందుకున్నాడు. దీంతో అందరూ చప్పట్లతో అతడ్ని అభినందించారు.నిరాశలో మునిగి.!క్యాచ్ పట్టుకోవడంతో లియామ్ హస్కెట్ తండ్రి సంతోషంలో మునిగిపోయాడు. నవ్వుతూ క్యాచ్‌ను సెలబ్రేట్ చేసుకున్నాడు. అయితే ఆయన పక్కనే కూర్చున్న సతీమణి మాత్రం చాలా సీరియస్‌గా కనిపించింది. కొడుకు బౌలింగ్‌ను బాదేయడంతో ఆమె నిరాశ, నిస్పృహలతో కనిపించింది. అయితే ఆ ఓవర్‌లో ఫెయిలైనా ఓవరాల్‌గా మ్యాచ్‌లో సక్సెస్ అయ్యాడు హస్కెట్. 3 ఓవర్లలో 43 పరుగులు ఇచ్చుకొని 2 కీలక వికెట్లు పడగొట్టాడు. కాగా, ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన అడిలైడ్.. 20 ఓవర్లలో 5 వికెట్లకు 251 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేజింగ్‌కు దిగిన బ్రిస్బేన్ 195 పరుగులు మాత్రమే చేసి పరాజయం మూటగట్టుకుంది.



# జాన్వీ కపూర్‌తో హార్దిక్ పాండ్యా డేటింగ్.. అసలు నిజం ఇదే..

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఇప్పుడు ఫుల్ బిజీగా ఉన్నాడు. భారత వన్డే, టెస్ట్ జట్టులోకి కమ్‌బ్యాక్ ఇచ్చేందుకు ప్రిపేర్ అవుతున్నాడు. నేషనల్ డ్యూటీ లేకపోవడంతో గత కొన్నాళ్లుగా డొమెస్టిక్ క్రికెట్ ఆడుతున్నాడు పాండ్యా. వన్డేల్లోకి రీఎంట్రీ ఇవ్వాలంటే బ్యాటింగ్‌తో పాటు 10 ఓవర్ల పాటు బౌలింగ్ వేయాలంటూ సెలెక్టర్లు కండీషన్ వేయడంతో ఆ దిశగా ఇంప్రూవ్ అవుతున్నాడు. ముస్తాక్ అలీ, విజయ్ హజారే టోర్నీల్లో అటు బ్యాట్‌తో, ఇటు బంతితో రఫ్ఫాడించాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్న తరుణంలో స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్‌తో అతడు డేటింగ్ చేస్తున్నట్లు రూమర్స్ వస్తున్నాయి.నిజం ఏంటంటే..జాన్వీ కపూర్‌తో హార్దిక్ పాండ్యా పీకల్లోతు ప్రేమలో ఉన్నాడని.. వాళ్లిద్దరూ ఈ మధ్యే మాల్దీవులకు వెకేషన్‌కు వెళ్లారంటూ సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో జాన్వీ-పాండ్యా సముద్ర తీరంలో విహరిస్తూ, సన్నిహితంగా కనిపించడంతో చాలా మంది నెటిజన్స్ ఇది నిజమేనని అనుకున్నారు. అయితే దీనిపై నేషనల్ మీడియా ఫ్యాక్ట్ చెక్ నిర్వహించగా ఫేక్ అని తేలింది. ఈ ఫొటోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో క్రియేట్ చేసినవి అని బయటపడింది. దీంతో డేటింగ్ వార్తలు ఒట్టి పుకార్లేనని క్లారిటీ వచ్చేసింది.ఇద్దరూ బిజీ!జాన్వీకి ఇంకా పెళ్లి కాని విషయం తెలిసిందే. ఆమె వరుస సినిమాలు చేస్తూ మరింత బిజీ అవుతోంది. ‘దేవర’ తర్వాత తెలుగులో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ సరసన క్రేజీ ప్రాజెక్ట్‌లో శ్రీదేవి కూతురు నటిస్తోంది. ‘ఆర్సీ 16’గా పిలుస్తున్న ఈ ప్రాజెక్ట్ పనులు జోరందుకున్నాయి. మరోవైపు హార్దిక్ పాండ్యా కూడా వరుస క్రికెట్‌తో బిజీగా ఉన్నాడు. భార్య నటాషా స్టాంకోవిచ్‌తో విడాకులతో ఆ మధ్య బాగా వార్తల్లో నలిగాడు పాండ్యా. ఐపీఎల్-2024 సమయంలో కెప్టెన్సీ కాంట్రవర్సీ, భార్యతో విడాకులు.. ఇలా వివాదాలకు కేరాఫ్‌గా నిలిచాడు. అయితే టీ20 వరల్డ్ కప్ విజయంతో హార్దిక్ వాటన్నింటినీ అధిగమించి అందరి మనసులు గెలుచుకున్నాడు. తిరిగి పాజిటివిటీ వైపు నడుస్తూ కెరీర్ మీద ఫోకస్ చేస్తున్నాడు.



# వాళ్ల రుణం తీర్చుకుంటా.. అయ్యర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

టీమిండియా స్టైలిష్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఇప్పుడు జోరు మీద ఉన్నాడు. డొమెస్టిక్ క్రికెట్‌లో ఆడిన ప్రతి టోర్నమెంట్‌లోనూ పరుగుల వరద పారిస్తూ పోతున్నాడు. భారత జట్టులో పర్మినెంట్ బెర్త్ సంపాదించడమే టార్గెట్‌గా బ్యాట్‌తో గర్జిస్తున్నాడు. అప్పట్లో దేశవాళీల్లో ఆడనని చెప్పినందుకు బీసీసీఐ అతడి సెంట్రల్ కాంట్రాక్ట్ రద్దు చేయడం, టెస్టులకు దూరమవడంతో కసితో రగిలిపోతున్న అయ్యర్.. తన కోపాన్నంతా బంతి మీద చూపిస్తున్నాడు. కసి తీరా బాదుతూ పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. అలాంటోడు తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తానేంటో చూపిస్తానంటూ వాళ్లకు వార్నింగ్ ఇచ్చాడు. అయ్యర్ ఇంకా ఏమన్నాడో ఇప్పుడు చూద్దాం..నమ్మకం నిలబెట్టుకుంటా!గత ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఆడిన అయ్యర్.. ఈసారి పంజాబ్ కింగ్స్ జెర్సీ వేసుకోనున్నాడు. ఇటీవల జరిగిన మెగా ఆక్షన్‌లో అతడ్ని ఏకంగా రూ.26.75 కోట్ల భారీ ధర పెట్టి మరీ కొనుగోలు చేసింది పంజాబ్. అయితే అయ్యర్‌ను కెప్టెన్సీ కోసం తీసుకున్నా అతడికి ఆ పగ్గాలు ఇస్తామని చెప్పలేదు. ఆ విషయాన్ని నాన్చుతూ వచ్చిన పీబీకేఎస్ యాజమాన్యం.. ఎట్టకేలకు ఆదివారం ప్రకటన చేసింది. శ్రేయస్‌ను తమ జట్టు సారథిగా నియమిస్తున్నట్లు పంజాబ్ కింగ్స్ అధికారిక ప్రకటన చేసింది. దీనిపై అయ్యర్ రియాక్ట్ అయ్యాడు. తన మీద ఫ్రాంచైజీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తానని అన్నాడు.వెయిటింగ్!‘నా మీద టీమ్ నమ్మకం ఉంచడం గౌరవంగా భావిస్తున్నా. హెడ్ కోచ్ రికీ పాంటింగ్‌తో కలసి మళ్లీ వర్క్ చేసేందుకు ఎదురుచూస్తున్నా’ అని అయ్యర్ చెప్పుకొచ్చాడు. తనను ఇంతగా ఆదరిస్తున్న అభిమానుల రుణం తీర్చుకుంటానని తెలిపాడు. తాను ఏంటో చూపిస్తానని పేర్కొన్నాడు. కాగా, అప్పట్లో పాంటింగ్‌తో కలసి పనిచేశాడు అయ్యర్. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు పాంటింగ్ హెడ్ కోచ్‌గా ఉన్నాడు. ఆ సమయంలో డీసీకి శ్రేయస్ సారథిగా వ్యవహరించాడు. వీళ్లిద్దరి జోడీ సూపర్ హిట్ అయింది. వీళ్ల ఆధ్వర్యంలో ఢిల్లీ క్యాపిటల్స్ టోర్నీ రన్నరప్‌గా నిలిచింది.



# 6 మ్యాచుల్లో 5 సెంచరీలు.. ఆర్సీబీ బ్యాటర్ కొత్త చరిత్ర



వరుసగా రెండు సెంచరీలు కొడితేనే వాటే బ్యాటర్ అంటూ మెచ్చుకుంటారు. అలాంటిది ఓ ప్లేయర్ ఏకంగా 6 మ్యాచుల్లో 5 సెంచరీలు కొట్టాడు. నీళ్లు తాగినంత సులువుగా సెంచరీల మీద సెంచరీలు బాదుతున్నాడు. అవతల ఉన్నది ఏ జట్టైనా, బౌలింగ్ చేస్తున్నది ఎంతటి తోపు బౌలరైనా పట్టించుకోకుండా శతకాల మోత మోగిస్తున్నాడు. బౌండరీలు, సిక్సులతో వీరవిహారం చేస్తూ అందర్నీ షేక్ చేస్తున్నాడు. ఆ బ్యాటరే.. టీమిండియా క్రికెటర్ కరుణ్ నాయర్. టీమిండియాకు దూరంగా ఉంటున్న అతడు.. డొమెస్టిక్ క్రికెట్‌లోపరుగుల వరద పారిస్తున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో వరుసగా 6 మ్యాచుల్లో 5 సెంచరీలు బాదేశాడు. దీంతో అతడి కెప్టెన్సీలోని విదర్భ జట్టు సెమీఫైనల్‌కు చేరుకుంది. ఆదివారం రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో నాయర్ టీమ్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించి నాకౌట్ ఫైట్‌కు క్వాలిఫై అయింది.రికార్డు సమం!రాజస్థాన్‌తో మ్యాచ్‌లో 82 బంతుల్లో 13 బౌండరీలు, 5 సిక్సుల సాయంతో 122 పరుగులు బాదాడు కరుణ్ నాయర్. ఫోర్ల వర్షం కురిపించిన ఆర్సీబీ మాజీ ఆటగాడు.. వీలు కుదిరినప్పుడు సిక్సులు కూడా బాదాడు. అటు బ్యాటర్‌గా, ఇటు కెప్టెన్‌గా అదరగొడుతున్నాడు. ధనాధన్ బ్యాటింగ్‌తో ప్రత్యర్థులను బెదిరిస్తూనే.. దూకుడైన సారథ్యంతో జట్టుకు వరుస విజయాలు అందిస్తున్నాడు. 112 నాటౌట్, 44, 163 నాటౌట్, 111 నాటౌట్, 112, 122 నాటౌట్. గత ఆరు ఇన్నింగ్స్‌ల్లో కరుణ్ నాయర్ స్కోర్లు ఇవి. ఒక సీజన్‌లో 5 సెంచరీలు బాదిన బ్యాటర్‌గా ఎన్ జగదీషన్ (2022-23) రికార్డును అతడు సమం చేశాడు.

సెలెక్టర్లపై ప్రెజర్!వరుస సెంచరీలతో షేక్ చేస్తున్న కరుణ్ నాయర్ సెలెక్టర్ల మీద ఒత్తిడి పెంచుతున్నాడు. డొమెస్టిక్ క్రికెట్‌లో అతడి విజృంభణతో ఎలాగైనా టీమిండియాలోకి తీసుకోవాలంటూ సెలెక్టర్లపై ఒత్తిడి వస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుబ్‌మన్ గిల్ లాంటి స్టార్లు విఫలమవుతుండటంతో ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో నాయర్‌ను ఆడించాలనే డిమాండ్లు వస్తున్నాయి. అతడు ఉన్న రెడ్ హాట్ ఫామ్‌కు చాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడించాలని కోరుతున్నారు. ఇంత ఫామ్, ఫిట్‌నెస్, అంటున్నారు.

# పంత్-జైస్వాల్ మధ్య వార్.. అగ్గిరాజేసింది బీసీసీఐనే..

భారత క్రికెట్ ఇప్పుడు సంధి దశలో ఉంది. టీ20 వరల్డ్ కప్-2024 తర్వాత నుంచి టీమిండియాలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కోచింగ్ స్టాఫ్ దగ్గర నుంచి కెప్టెన్సీ వరకు అనేక చేంజెస్ జరుగుతున్నాయి. సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశారు. వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్ని ఫార్మాట్ల నుంచి తప్పుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్-కోహ్లీ వన్డేలు, టెస్టుల్లో ఎన్నాళ్లు కొనసాగుతారనేది కొంత క్లారిటీ వస్తుంది. దీంతో వన్డే, టీ20కి రెగ్యులర్ కెప్టెన్, వైస్ కెప్టెన్ పోస్టులను భర్తీ చేయడంపై భారత క్రికెట్ బోర్డు దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే ఇద్దరు దోస్తుల మధ్య ఇన్‌డైరెక్ట్‌గా అగ్గిరాజేసింది. ఆ ఫ్రెండ్స్ మరెవరో కాదు.. రిషబ్ పంత్-యశస్వి జైస్వాల్.బీసీసీఐ మల్లగుల్లాలు!భారత జట్టులో మంచి స్నేహితులుగా



రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్‌ను చెప్పొచ్చు. క్రీజులో అడుగు పెట్టింది మొదలు అగ్రెసివ్ బ్యాటింగ్‌తో అదరగొట్టే ఈ లెఫ్టార్మ్ బ్యాటర్లు.. ఫ్రెండ్‌షిప్‌కు చాలా విలువ ఇస్తారు. మంచి ఫ్రెండ్స్‌గా ఉన్న వీళ్లు ఇప్పుడో విషయంలో తలపడుతున్నారు. అదే వైస్ కెప్టెన్సీ. భారత టెస్ట్ టీమ్‌కు రెగ్యులర్ వైస్ కెప్టెన్‌ను నియమించాలని బీసీసీఐ భావిస్తోంది. లాంగ్ ఫార్మాట్‌లో సారథ్యంలో రోహిత్‌కు వారసుడిగా పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రాను నియమించాలని చూస్తోంది. అతడికి డిప్యూటీగా, వైస్ కెప్టెన్‌గా పంత్-జైస్వాల్‌లో ఒకర్ని ఎంచుకోవాలని అనుకుంటున్నారట బోర్డు పెద్దలు.ఎవరు బెస్ట్?కెరీర్ ఆరంభం నుంచి టెస్టుల్లో పంత్ అదరగొడుతున్నాడు. యాక్సిడెంట్ తర్వాత కమ్‌బ్యాక్‌లో మునుపటి స్థాయిలో కాకపోయినా బాగానే పెర్ఫార్మ్ చేస్తున్నాడు. అటు జైస్వాల్ స్టన్నింగ్ నాక్స్‌తో ఓపెనర్‌గా మంచి స్టార్ట్స్ ఇస్తున్నాడు. గతేడాది భారత్ తరఫున టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసింది అతడే. ఇలా వీరిద్దరూ టీమ్‌లో పర్మినెంట్ బెర్త్ ఖరారు చేసుకోవడం, లాంగ్ ఫార్మాట్‌లో కీలక ప్లేయర్లుగా ఎదగడంతో వైస్ కెప్టెన్సీ రేసులోకి వచ్చారు. వీళ్లలో ఒకరికి వైస్ కెప్టెన్సీ ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోందట. జైస్వాల్ యంగ్‌స్టర్ కావడం, కాస్త తక్కువ అనుభవం ఉండటం, దూకుడు కలిగిన ప్లేయర్ అవడంతో అతడి కంటే పంత్ వైపే బోర్డు పెద్దలు మొగ్గుచూపుతున్నారట. అయితే దీనిపై ఇంకా ఫైనల్ డెసిషన్ తీసుకోలేదని సమాచారం. ఏదేమైనా బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు ఏదీ చెప్పలేం.

న్యూస్ 9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily




Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861